## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం
RNI NO:APTEL16151
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:127 | మంగళవారం,డిసెంబర్ 02, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:



## విపక్షాలకు మోదీ చురకలు

- దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలి అని ప్రధాని నరేంద్ర మోదీ సూచన.
- పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని విమర్శ.
- సభా సమయాల్లో డ్రామాలు, నినాదాలు వద్దని, చర్చలు తప్పనిసరని హితవు.
- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో మీడియాతో ప్రధాని మోదీ ప్రసంగం (సోమవారం).

2లో

# డ్రామా అంటే అది:

## ప్రధాని మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ప్రియాంకా గాంధీ

- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు మోదీ మీడియాతో మాట్లాడుతూ చట్టసభల్లో డ్రామాలు వద్దని విపక్షాలకు చురకలు అంటించారు.
- కొత్త ఎంపీలకు స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తించాలని, సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలని సూచించారు.
- గత పదేళ్లుగా ప్రతిపక్షాల ఆట ప్రజలకు ఆమోదయోగ్యం కాదని, వారు వ్యూహాన్ని మార్చుకోవాలి, టిప్స్ ఇస్తాను అని ఎద్దేవా చేశారు.



2లో

## దూసుకెళ్తోన్న బుల్.. కొత్త రికార్డుల్లో సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత అంచనాలు, దేశీయంగా కొనుగోళ్ల అండతో బుల్ దూసుకెళ్తోంది. దీంతో సూచీలు కొత్త రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. సెన్సెక్స్ 86వేల మార్క్ దాటగా.. నిఫ్టీ 26,300 పైన కదలాడుతోంది.
ఉదయం 9.40 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 383 పాయింట్లు ఎగబాకి 86,089 వద్ద నిఫ్టీ (%చీఱట్ఎ%) 108 పాయింట్ల లాభంతో 26,311 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

మిగతాది 2లో

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు

### : మంత్రి శ్రీధర్‌బాబు




2లో

# విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

## సీఎం చంద్రబాబు

- సూపర్ సిక్స్ హామీలను సక్సెస్ చేశామని, అవి అసాధ్యమన్న విమర్శలను తోసిపుచ్చారు.
- ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది.
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం (స్త్రీశక్తి ద్వారా).
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం.
- పింఛన్ల కోసం 18 నెలల్లో రూ. 50 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.1.65 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు (దేశంలో ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు).
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని, 2, 3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు.



మిగతాది 2లో

## దిత్వా తుపాను ఎఫెక్ట్..

### మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు



2లో

## తెలంగాణ మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సుల కేటాయింపు



హైదరాబాద్: తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

## పర్యాటకులకు గుడ్ న్యూస్..

# విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం



2లో

- ప్రారంభం: విశాఖ నగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు.
- నిధులు, నిర్మాణం: దీని నిర్మాణం కోసం సుమారు రూ. 7 కోట్లు ఖర్చు చేశారు.
- ముఖ్య లక్ష్యం: వీఎంఆర్‌డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు, విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న



2లో

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:

మొదటి పేజీ తరువాయి
: దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని దుయ్యబట్టారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు . సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు."ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి" అని మోదీ సూచించారు.

పోలీసులపై ప్రజాభిప్రాయాన్ని మార్చాల్సిన అవసరం ఉంది: మోదీ

"గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## సీనియర్ సిటిజెన్స్ డిమాండ్లు పరిష్కరించాలి

### టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల డిసెంబర్ 01 జన సముద్రం జిల్లా ప్రతినిధి
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ డిమాండ్లు సత్వరం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని టాస్కా కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు.సీనియర్ సిటిజెన్స్ సమస్యలు పరిష్కారం,సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ ఇవ్వాలని,హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని,సీనియర్ సిటిజెన్స్ కు రాష్ట్రము లో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని,సోమవారం మొదలైన పార్లమెంట్ శీతా కాలం సమావేశాల్లో 2019 లో వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం లో చేసిన సవరణ ల బిల్లు ను ప్రవేశ పెట్టి ఆ మోదించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథమ్, కోశాధికారి వెళముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కే. గంగాధర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి, గొల్ల పల్లి అధ్యక్షులు వీరా రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి ఎం. డీ. యా కూబ్, బొబ్బటి కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి
నల్లమాడు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం.

"మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం. చేసి చూపుతున్నాం.

ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం.

అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారు"అని చంద్రబాబు తెలిపారు.

## డ్రామా అంటే అది:

మొదటి పేజీ తరువాయి
చట్టసభల్లో డ్రామాలొద్దని, టిప్స్ ఇస్తానంటూ ప్రధాని మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), దిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు."ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలు. వాటిని చర్చిద్దాం. ఈ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? వాటి గురించి మాట్లాడటమేమీ డ్రామా కాదు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే" అని మోదీ విమర్శలకు ప్రియాంక (%ూతీఱఅఖఅఖ +ఖఅస్త్రఱ%) బదులిచ్చారు. ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు.

డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి: విపక్షాలకు మోదీ చురకలు

సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ (%ూవీ వీశీఱ%) మీడియా మాట్లాడారు. ఆ సందర్భంగా విపక్షాలకు చురకలు పెట్టారు. "కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ఎద్దేవా చేశారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన మంచిర్యాల జిల్లా డిసిపి ఎ భాస్కర్



ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 01
ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో మంచిర్యాల జిల్లా డిసిపి ఎగుడు భాస్కర్ పోలింగ్ బూతులను పరిశీలించారు. ప్రతి బూతులలో పోలీసు భద్రత సిబ్బందిని పటిష్టంగా ఏర్పాటు చేయాలని జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూషకు తెలియజేశారు. పోలింగ్ బూతులలో ప్రభుత్వ అధికారులు పోలీసు సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఓటర్లు, ప్రజలు, నాయకులు, పోలింగ్ నామినేషన్ అభ్యర్థులు, పోలీస్ సిబ్బందికి సహకరించాలని. పోలింగ్ బూతులను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. మండలం లోనీ పోలింగ్ కేంద్రాలలో డీసీపీ తోపాటుగా జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనూష జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ పాల్గొని పరిశీలించారు.

## దూసుకెళ్తోన్న బుల్.. కొత్త రికార్డుల్లో సూచీలు

మొదటి పేజీ తరువాయి
నిఫ్టీలో ఎస్‌బీఐ, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ రాణిస్తుండగా.. టెక్ మహీంద్రా, టాటా కన్జూమర్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ ఒత్తిడికి గురవుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ తొలిసారి 60వేల మార్క్ దాటింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.46 వద్ద కొనసాగుతోంది.రెండో త్రైమాసిక జీడీపీ గణాంకాలు అంచనాలను మించి వెలువడడం, ఈనెల 5న వెల్లడయ్యే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్షలో 'రేట్ల కోత జరగొచ్చనే అంచనాలు' దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.13శాతం లాభంతో ట్రేడ్ అవుతోంది. జపాన్ నిక్కీ 1.3శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.66శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.23శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నాస్‌డాక్ 0.65శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.54శాతం, డోజోన్స్ 0.61శాతం మేర పెరిగాయి.

## దిత్వా తుపాను ఎఫెక్ట్.. మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు

మొదటి పేజీ తరువాయి
అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో నైరుతి బంగాళాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మీదుగా కదులుతోందన్నారు. దిత్వా తుపాను చెన్నైకి 50 కి.మీ, పుదుచ్చేరికి 130 కి.మీ, నెల్లూరుకి 200 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీనివల్ల రాబోయే మూడ్రోజులు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు విరాళం అందజేత

### డానో కంపెనీ ఎండిని సన్మానించిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు డానో కంపెనీ ఎండి శ్రీనివాస్ రెడ్డి ఆలయం అర్చకులకు 50,000/- రూపాయలు విరాళం అందజేసిన సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకట్ రెడ్డి,విజయ్,భారత్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ల నివాసం రాజ్‌భవన్.. ఇకపై లోక్‌భవన్!




దిల్లీ: రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం సూచించింది. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్లు సమాచారం.ఈ నిర్ణయం.. ప్రజలకు మరింత చేరువ కావడంతోపాటు పారదర్శకత, నిబద్ధతను బలోపేతం చేస్తుందని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రజలతో మమేకం కావడానికి సమ్మిళిత పురోగతికి ఒక శక్తిమంతమైన ప్రదేశంగా లోక్‌భవన్ ఉంటుందన్నారు. ప్రధాని మోదీ దార్శనికతకు ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు.

"భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న

మొదటి పేజీ తరువాయి
శ్రీకాకుళం: దిత్వా తుపాను ప్రభావంతో తెల్లవారుజాము నుంచి శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, ఎల్ఎన్‌పేట, హిందూపురం, జి.సిగడాం మండలాల్లో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం రాశులు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిత్వా తుపాను దృష్ట్యా అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## కోతులనడుమ 6వ వార్డు అభ్యర్థి ఎర్రోళ్ల చైతన్య కుమార్ ఏకగ్రీవం

ఎల్కతుర్తి, డిసెంబరు 1 (జనసముద్రం న్యూస్)
ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 6వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రోళ్ల చైతన్య కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడారు. గ్రామస్తుల సమ్మతితో పోటీ లేకుండానే ఆయనను వార్డు సభ్యునిగా ఎంపిక చేయడం గ్రామంలో విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎర్రోళ్ల చైతన్య కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు




నిస్వార్థంగా సహకరించిన గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తమపై చూపిన విశ్వాసానికి, మార్గనిర్దేశానికి కృతజ్ఞతలు తెలియజేసిన చైతన్య కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పర్యాటకులకు గుడ్ న్యూస్.. విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
విశాఖపట్నం: సుమారు రూ.7 కోట్ల నిధులతో విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు."ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశాం. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. జర్మనీ నుంచి దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు.

# తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కై సర్పంచ్ గా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- ●భూ నిర్వాసితులకు అండగా
- ●సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల వెంకట్ రెడ్డి
- ●వేల మంది ఓటరు మహాశాయులతో
- ●నామినేషన్ దాఖలు





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి,మండలం లోని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా,భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆశీర్వాదం తో తిమ్మాపురం నుండి,వేల మంది ఓటరు మహాశా యులతో గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీగా బయలు దేరి వడ పర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు నామినేషన్ వేసిన అనంతరం,ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి, ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతు తిమ్మాపురం,గ్రామం మొత్తం ముంపునకు గురి అయిందని చాలా,మంది నిరుపేద సన్నకారు, రైతుల భూములు నృసింహ, బస్వాపూర్ ప్రాజెక్ట్ లో పోయిందని అన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు అండగా ఉంటూ ప్రభుత్వం తో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం తన బాధ్యత అన్నారు.అదే విధంగా తిమ్మాపురం గ్రామం లో రోడ్లు డ్రైనేజ్,వ్యవస్థ,వీధి లైట్లు లేక ప్రజలు అవస్థలు పడడం చూసి చలించ లేక ఊరి అభివృద్ధి కొరకు మీ అందరి సహకారం దీవెనలతో నేడు సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగిందిని అన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఖచ్చితంగా ఊరు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు.ఈ నామినేషన్ ర్యాలీ లో ఓటర్లు,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమకాళ్ళతో యాభైమందిని నడిపించిన రోటరీక్లబ్

- ●మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమకాళ్ల మెగాక్యాంపు



**మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 1**
మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆద్వర్యంలో కృత్రిమకాళ్ళ మెగాక్యాంపును నిర్వహించారు. ఆదివారం స్థానిక వికాస్ కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమనికి క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం రోటరీక్లబ్ సెక్రెటరీ దొడ్డపనేని సాంబశివరావు, మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, సీనియర్ రొటేరియన్లు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాళ్ళు, పాదాలు కోల్పోయిన వారికి ఈమెగాక్యాంపు ద్వారా కృత్రిమ కాళ్ళు అమరుస్తున్నామని అన్నాడు. అమెరికాలోని ఏకం స్వచ్ఛందసంస్థ ఆర్థిక సహాయం, ఖమ్మం రోటరీక్లబ్ ట్రస్ట్ సహకారంతో మహబూబాబాద్ రోటరీక్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చిన యాభైమందికి కాళ్లకు సంబంధించి కొలతలు తీసుకున్నామని వచ్చే పక్షం రోజుల్లో కాళ్ళు అమరుస్తామని అన్నాడు. ప్రజాహిత కార్యక్రమాలు చెయ్యడంలో మహబూబాబాద్ క్లబ్ సేవలు మరువలేమన్నారు. ఈక్యాంపు ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహబూబాబాద్ రోటరీక్లబ్ ను అభినందించారు. ఇంకా ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, కొడారి నాగేందర్, సాధు మహిపాల్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, ముల్లంగి మోహన్ రెడ్డి, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, తోడేటి వెంకన్న, లక్ష్మీ నర్సింహారావు, జంగాల మంగపతి రావు, జంగాల నర్సింహారావు,, వనమాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వైన్ షాప్ ప్రారంభం...



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 1)**
ఎల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా ఏర్పడిన వైన్ షాప్,నిత్యం ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. మహిళలు చిన్నపిల్లలు వెళ్లే దారి, చుట్టుపక్కల నివాసం ఉంటారు. రోడ్డు బ్లాక్ అయ్యే అవకాశం ఉంది. నిత్యం నారాయణపూర్ నుండి ఎల్లారెడ్డిపేటకు వచ్చే ప్రతి ఒక్కరూ ఇదే మార్గం నుండి రావాల్సి ఉంటుంది. ప్రతి ఆటోలు బైకులు ప్రయాణికులు ఇదే మార్గంలో నడుస్తా ఉంటారు. ప్రమాదాలు జరుగుతే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్న స్థానికులు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు పర్మిషన్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటి, ఇక్కడే రెడ్డి సంఘం చర్చా మండలి ఉంది ఇందులో పెళ్లిళ్లు కూడా జరుగుతాయి సమీపంలో పాలకేంద్రం కూడా ఉంది ప్రతిరోజు అక్కడికి సాయంత్రం పూట అందరూ వస్తా ఉంటారు ఎవరికైనా ప్రమాదం జరుగుతే బాధ్యత వహించాల్సింది ఎవరు, ఆప్కారి అధికారులకు, ఎమ్మార్వోకు సైతం ఫిర్యాదు చేశారు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పరిమిషన్ లేకుండా పర్మిట్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం వెనకాల ఉన్నది ఎవరు, ఇక్కడ ఈ వైన్ షాప్ నడవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందువలన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనట్లయితే భవిష్యత్తులో అనేక సంఘటనలు దారి తీసే అవకాశం ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా నియంత్రణ యూనిట్ డిఎంహెచ్వో ఎయిడ్స్ దినోత్సవం...





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా నియంత్రణ యూనిట్ మరియు డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత హెచ్ఐవి ఎయిడ్స్పైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగ మారక ద్రవ్యాల బారిన పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ ఎయిడ్స్ వ్యాధి 90% సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్లనే వస్తుందని అన్నారు ఈ వ్యాధి బారిన పడిన వారు ఎయిడ్స్ గురించి చెప్పుకోకపోవడం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా అవగాహన కలుగుతుందని అన్నారు మరియు హెచ్ఐవి చికిత్స తీసుకోలేని వారందరికీ ప్రభుత్వం తరపున ఆసరా పింఛన్లు కూడా అందజేస్తున్నారు అని తెలియజేశారు ఐ సి టి సి సెంటర్లు, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్షలు మరియు కౌన్సిలింగ్ చేస్తారని తెలియజేశారు. ప్రసంగా అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి అడిషనల్ కలెక్టర్ గారి చే ప్రశంస పత్రాలు ముమెంటోలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, యశోద, రామకృష్ణ, డిటిఓ డాక్టర్ వీణ , పి ఓ పి ఓ టి టి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఐఎంఎ ప్రెసిడెంట్, సాయి శ్రీనివాస్ న్యాయ సేవా సంస్థ, నీలిమ, కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, స్పీడ్ సంస్థ సిబ్బంది, ఐ సి టి సి కౌన్సిలర్స్, హెల్తి , ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి( డిసెంబర్ 1 )**
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మల్కాజిగిరిలో బహుజన కులాల నాయకుల నిరసన



**మేడ్చల్ మల్కాజిగిరి,01 డిసెంబర్, జనసముద్రం న్యూస్..**
నల్లగొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో బహుజన కులాలకు సంబంధించిన మామిడి యాదగిరి యాదవ్ అనే వ్యక్తి భార్య సర్పంచ్ నామినేషన్ వేయొద్దని, ఆమె భర్త అయిన మామిడి యాదగిరి యాదవ్ ను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టిన ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని, బిసి వ్యక్తి పై చేసిన దాడిని, దౌర్జన్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ, ఖండిస్తూ బహుజన కులాల చైతన్య వేదిక మల్కాజిగిరి బహుజన కులాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయకనగర్ చౌరస్తా లో నిరసన చేపట్టి బహుజనుల పై దౌర్జన్యం చేసిన వారి ప్లకార్డులను కాల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజనులు వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, పూలపల్లి సుందర్ యాదవ్, రమేష్ గౌడ్, కరణం గోపి, కిరణ్ రజక, రాము యాదవ్, కాసర్ల నాగరాజు రజక, అప్పాల శ్రీనివాస్ పటేల్, జోగు శ్రీనివాస్ కురుమ, గౌతమ్ రాజ్ మాదిగ, సంతోష్ కుమ్మరి, రాజు గౌడ్, హరి కృష్ణ యాదవ్, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించి ఓపీ రిజిస్టర్ లు పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే





**జగిత్యాల డిసెంబర్ 01 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల పట్టణ 11 వ వార్డులో 11 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
జగిత్యాల పట్టణ 11వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి,మందులు,ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకునీ,
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు,ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,డిష్ జగన్ పంబల రాము,పద్మావతి పవన్,నాయకులు దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,పోతునుక మహేష్, ఉప్పరీ రెడ్డి,నక్క గంగాధర్ శ్రీనివాస్,రాజేష్,శ్యామ్, క్రాంతి,సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివ ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు సోమవారం నాడు 206 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**●జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

డిసెంబర్ 1, 2025: తెలంగాణ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 1వ విడత, 3వ విడత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, ఏర్పాట్ల పరిశీలన, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పోలింగ్ రోజున అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్



కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అధికారులు, సిబ్బందికి ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల ఎంపిక, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ సమయంలో పాటించవలసిన నియమాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్



నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు హరి ప్రసాద్, మధు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన సిపిఎం జిల్లా కమిటీ

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.01) జనసముద్రం న్యూస్ బీబీనగర్

మండల సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి అకాల మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున జోహార్లు తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ తెలియజేశారు.సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో మృతిచెందిన సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి భౌతిక గాయానికి సిపిఎం బీబీనగర్ మండల కమిటీ,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఎర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి సిపిఎం,సిఐటియు నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని అన్నారు.బీబీనగర్ మండల కేంద్రంలోని బాంబినో కంపనీ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా,అధ్యక్షులుగా,స్టెర్లింగ్ స్టోనెక్స్ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ గా ఇతర కంపనీ కార్మికుల సమస్యలపై,కార్మిక చట్టాలను అమలు చేయాలని,కనీస వేతనాలు అమలు చేయాలని,నివాస ప్రాంతాల్లో కార్మికుల సరైన వసతులు కల్పించాలని అనేక సమరశీల ఉద్యమాలు నడిపిన దాంట్లో వారి పాత్ర గొప్పదని అన్నారు.బీబీనగర్ మండల కేంద్రంలో వివిధ



ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన ప్రతి పేదవారికి ఇండ్లు,ఇళ్ల స్థలాల కావాలని జరిగిన పోరాటంలో వారి పాత్ర గొప్పదని అందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు.ఈ ప్రాంత రైతులకు సాగునీటి కోసం మరియు వ్యవసాయ కూలీల కూలి రేట్ల పెంపు కోసం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం,ఈ ప్రాంతంలో నివసిస్తున్న యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు కావాలని అనేక పోరాటాలు జరిగినదాంట్లో దేవేందర్ రెడ్డి ముందుండి పని చేశారని అన్నారు.అన్నంపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గా గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కూడా పాటుపడ్డాడని తెలిపారు.వారి అకాల మృతి ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలకు,కార్మిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.వారి ఆశయాల సాధన కోసం ప్రతి



కామ్రేడ్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ,సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లెపల్లి కుమార్,మామిడి వెంకట్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ,యుటిఎఫ్ జిల్లా నాయకులు సిలువేరు మహేష్,ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్,సిపిఎం మండల నాయకులు బండారి శ్రీరాములు,ఓవల్దాసు హరికృష్ణ ,మునీశ్వర్ రెడ్డి,అంజయ్య,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి

**●తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు.....**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

తెలంగాణ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 డిసెంబర్ 29వ తేదీన కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో ఆ దీక్ష భగ్నం చేయడానికి ఆనాడు ఉన్న ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను చూసి శ్రీకాంతాచారి ఆత్మహూతికి పాల్పడడం విద్యార్థులు చనిపోతున్నారనే బాధతో



తన రివాల్వర్తో 2009 డిసెంబర్ 1న నుదుట కాల్చుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అన్నారు.పెంట నరసింహ ,కుక్కదుగు సోమయ్య, కొలుపుల అమరేందర్ ,సాదు విజయ్ ,ఇట్టబోయిన గోపాల్ ,పిట్టల బాలరాజు ఎనబోయిన జాంగిర్ ,బీసుకుంట్ల సత్యనారాయణ,దిడ్డికాడి భగత్ , ,తుమ్మల పాండు ,ఉడుత భాస్కర్ ,మాటూరి అశోక్,బీమరి నర్సింహ ,షాగంటి నర్సింహ,గీస ఆనంద్,యాట వెంకటేష్,బోయినీ రాములు,మౌటం రవి,బోయిని బాలయ్య,కొలుపుల నాగరాజు,గుర్రాల శినగేందర్,జిన్న కృష్ణ,బాలరాజు,తుమ్మల నగేష్,పెంటబోయిన నాగరాజు,కుక్కధుగు కృష్ణ,ముదిరాజ్ ఉద్యోగ సంఘ నాయకులు మాటూరీ అశోక్
మెద బోయిన మురళీమోహన్
కుక్కదుగు నరేష్
తనకి ఉప్పలయ్య
జింకల రాంబాబు
బీసీ జెఎసి ప్రతినిధులు
గొట్టిపాములు బాబురావు
కొత్త బాలరాజు
సుర్వి శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఫ్ ఫైనల్ పేమెంట్స్ కు వడ్డీ కలపండి

**●జడ్పీ సీఈఓ కు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి**

జగిత్యాల డిసెంబర్ 01 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా పరిషత్ పరిధిలో పనిచేయుచు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ 2023బి2024, 2024బి2025 ఆర్థిక సంవత్సరం వడ్డీ కలిపి ఫైనల్ పేమెంట్



చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డికి, ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నరేష్ కి పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.దాదాపు జిల్లాలో 30 మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ ఫైలు పెండింగ్ లో ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించగలరని కోరారు.

# నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**●డీఎస్పీ రఘు చందర్,రూరల్ సీ.ఐ సుధాకర్**

**●నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట బందోబస్తు**

జగిత్యాల డిసెంబర్ 01 జన సముద్రం జిల్లా ప్రతినిధి

రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాయికల్ మండలంలోని ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచక్కపేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్,ఎస్.ఐ లు సుదీర్ రావు,గీత సిబ్బంది, తదితరులున్నారు.

# తాజ్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ర్యాకల సంతోష - శ్రీనివాస్

**●నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు..**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





తాజ్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ర్యాకల సంతోష - శ్రీనివాస్ గార్లు ఈరోజు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ర్యాకల సంతోష - శ్రీనివాస్ మద్దతు తెలుపుతూ తాజ్పూర్ గ్రామం నుండి అనంతారం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు. గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు వారి వెంట పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ శ్రీకాంత్ చారి వర్ధంతి సభకు...

**టీ యు జేఏసీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ : 1






డిసెంబర్ 3న హైదరాబాద్ ఎల్బీనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సభకు మానుకోట నుండి తెలంగాణ ఉద్యమ జేఏసీ సిద్ధం అయ్యింది.. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రవి మాట్లాడుతూ... అధిక సంఖ్యలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొనాలని, పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వేముల ఏకాంతం, మెంగు వెంకన్న,గుడిబోయిన, వెంకటేశ్వర్లు, వేముల అయోధ్య రాములు,సత్యనారాయణ,సామవెంకటరెడ్డి,గంధసిరి వేణు,మొత్కూర్ శంకర్, రేసు ఐలయ్య గౌడ్కట్ట వెంకట చారి, రచ్చ శ్రీకాంత్,వాసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభివృద్ధికై కృషి చేయాలి : బొడ్డు ఏసుబాబు.

పినపాక, డిసెంబర్ 1,
జన సముద్రం న్యూస్.

**- పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి.**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు అయినటువంటి తీన్మార్ మల్లన్న ను పార్టీ ప్రధాన కార్యాలయంలో కలవడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, బొడ్డు ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో వివిధ ప్రాంతాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున అనేక మంది అభ్యర్థులు నిలబడటం జరిగిందని, వారందరి గెలుపే లక్ష్యంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 2029 లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే దిశగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ సమాయత్తం కావాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించడం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని గ్రామాల వారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలతో మమేకం అవుతూ మెలగాలని సూచించారు. ప్రజల అభిమానం చూరగొన్న ఏ పార్టీ విజయవకాశాలను ఆపిన దాఖలాలు లేవని, 2029 శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు.

# ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అంబాల స్వప్న, స్వామి

**●అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారం ప్రారంభించారు**

ఎల్కతుర్తి డిసెంబర్ 01 (జనసముద్రం)





కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎల్కతుర్తి సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న స్వామి సోమవారం ఎల్కతుర్తి అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల ప్రచార సన్నాహక కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న స్వామి మాట్లాడుతూ, ఎల్కతుర్తి గ్రామం పైన రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎల్కతుర్తి గ్రామాన్ని సిటీ తరహాలో అభివృద్ధి చేయడం జరిగింది అని పేర్కొన్నారు. గత రెండు ఏళ్లలో మంత్రి చూసిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనబడుతుంది అని తెలియజేశారు. తనను ఎల్కతుర్తి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత కరెంటు కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని తెలియజేశారు. మంత్రి సహకారంతో ఎల్కతుర్తి బస్టాండ్ చౌరస్తా సుందరీ కరణ మరియు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎల్కతుర్తి సర్పంచిగా భారీ మెజారిటీతో అంబాల స్వప్న స్వామిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ( బక్కి) మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గోలి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, సీనియర్ నాయకులు పాక రమేష్, పిన్నింటి సుష్మ రెడ్డి, తోకల శ్రీనివాస్, శ్రీపతి సదానందం, గొడిశాల అర్జున్ గౌడ్, గొడిశాల నరేష్, కదారి సురేందర్, పున్నంచందర్, గొడిశాల వినయ్ గౌడ్, బుచ్చి రాములు, వీణవంక రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం.

**●నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్.**

మహేశ్వరం, డిసెంబర్ 1,
జనసముద్రం న్యూస్ :



మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీల నాయకులు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్ సమన్వయంతో సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో కేతావత్ రవి నాయక్ వారి సహచరులతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొర చక్రు, కొర బాబుల నాయక్, లాలూ నాయక్, ఆంజనేయులు, దేవేందర్ శేఖర్, శ్రీకాంత్, శ్రీనాథ్, అనిల్, ప్రవీణ్, నరేందర్, కుమార్, శివ, బన్నీ, విజయ్, శ్రీధర్, భాస్కర్, చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలంలో ఐదు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 1:



మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జైపూర్ మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలకు గాను ఐదు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లుగా జైపూర్ మండల అధికారులు పేర్కొన్నారు. ఆర్ఓ, ఏఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తో కలిసి సోమవారం మండల అధికారులు సమీక్ష నిర్వహించి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అదే క్రమంగా ఎన్నికల ప్రక్రియ వివరాలను ఈ క్రింది విధంగా వెల్లడించారు.ఈ నెల 3 నుండి 5 వరకు నామినేషన్ల స్వీకరణ, ఆరవ తేదీన అభ్యర్థుల పరిశీలన, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను వెల్లడించడం, ఏడవ తేదీన అభ్యర్థనలకు చివరి తేదీ,8వ తేదీన అభ్యర్థనల పరిష్కరణకు చివరి తేదీ, 9వ తేదీన అభ్యర్థిత్వం ఉపసంహరణతో పాటు, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను విడుదల ప్రకటిస్తారు. ఈనెల 17 వ తేదీన ఉదయం 7 :00గంటల నుండి మధ్యాహ్నం గం 1:00 వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు.మిట్టపల్లి, జైపూర్, ఇందారం, శెట్టిపల్లి, వేలాల గ్రామాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని మండల అధికారలతో పాటు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలోజైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాబురావు తదితర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ (డిసెంబర్ 1)రెడ్డిమల్ల నర్సయ్య



శిఖా గోయల్ సీవీ ఆనంద్ స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ క్యాడర్లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని అది చట్టవిరుద్ధమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వద్ద శ్రీకాంత్ అనే న్యాయవాదిఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయల్ సీవీ ఆనంద్ స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో డిసెంబర్ 10వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద.

# కోతులనడుమ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ నామినేషన్



ఎల్కతుర్తి డిసెంబర్ 01(జనసముద్రం)

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి, న్యాయవాది ఎర్రోళ్ల రమేష్ సోమవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. గోపాల్‌పూర్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీగా తరలివచ్చి శక్తిని చాటారు.

నామినేషన్ అనంతరం అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ప్రథమ ధ్యేయం" అని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జగన్, పల్ల బోయిన రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్, శ్రీపతి, మొగిలి, రాజేష్, విజయ్, మట్ల రాజయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై కార్యకర్తల్లో విశ్వాసం వ్యక్తమవుతోంది.

# శ్రీమతి లక్ష్మీ భవాని గారి ఉద్యోగ విరమణ

.జనసముద్రం న్యూస్ నవంబర్ 2 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్



నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి

ఈరోజు విజయ విద్యా మందిర్ పాఠశాలలో హెచ్ఎం సిస్టర్ అనిత గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి భూక్య సైదా నాయక్ మరియు పాఠశాల కరస్పాండెంట్ సుందరి గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది భవాని గారు గత 38 సంవత్సరాలుగా పాఠశాలకు చేసిన విద్యా సేవల గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ రిటైర్డ్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ భవాని గారి బంధుమిత్రులు హాజరై వీరిని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పారుపల్లి చంద్రశేఖర్ రాంబాబు నరసింహమూర్తి హరిబెండ్ అప్పారావు ఎం ఎస్ ఎన్ రాజు కే విఎన్ మూర్తి దేవదానం చంద్రయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01)



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన యాదగిరి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ మెరుగు నరేష్,దిశా రిపోర్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి: : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 28 లక్షల విలువగల 136 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత.**

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దనిCEIRద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 136 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల విలువగల 1548 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని,CEIRఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ CEIR వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా IMEI నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్



ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ CEIR టీం RSI కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు,అజర్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతిక ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు కానుకగా ఇచ్చిన ఫోన్ రికవరీ: జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పన్నపేట గ్రామానికి చెందిన రమ్యకు ఆమె తండ్రిగారు పుట్టినరోజు కానుకగా ఇచ్చిన మొబైల్ ఫోన్‌ను రమ్య కంప్యూటర్ క్లాస్‌కు వెళ్లే సమయంలో అనుకోకుండా పోగొట్టుకుంది. ఫోన్ కోసం వెతికినా దొరకకపోవడంతో రమ్య వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేసింది.ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు, ఫోన్‌కు సంబంధించిన IMEI వివరాలను సేకరించి CEIR పోర్టల్‌లో నమోదు చేశారు. సకాలంలో చేపట్టిన చర్యలతో పోలీసులు ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితురాలు రమ్యకు తిరిగి అందజేశారు.మొబైల్‌ను తిరిగి అందించినందుకు రమ్య హర్షం వ్యక్తం చేస్తూ, తన పుట్టినరోజు సందర్భంగా తన తండ్రి ఇచ్చిన అమూల్యమైన కానుకను తిరిగి పొందడంలో సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.పొలం వద్ద బండిలో ఉంచిన మొబైల్ దొంగతనం CEIRతో రికవరీ బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధి కి చెందిన రైతు తిరుపతి తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లిన సమయంలో తన మొబైల్ ఫోన్‌ను బండిలో ఉంచి పనిలో నిమగ్నమయ్యాడు. ఈ క్రమంలో అప్రమత్తం లోపాన్ని ప్రయోజనం చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ను దొంగిలించారు.ఫోన్ దొంగతనం




జరిగిన విషయం తెలుసుకున్న తిరుపతి వెంటనే బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే స్పందించి, మొబైల్ ఫోన్ IMEI నంబర్‌ను CEIR పోర్టల్‌లో నమోదు చేసి ట్రాకింగ్ ప్రారంబించి ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాదితుడు తిరుపతికి తిరిగి అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంత వేగంగా స్పందించి మా సమస్యలను పరిష్కరిస్తున్నారని చూసి నాకు చాలా ఆనందంగా ఉంది అని ఫోన్ తిరిగి పొందడంలో సహకరించిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

బస్టాండ్‌లో ఛార్జింగ్‌కు పెట్టిన మొబైల్ దొంగతనం %–% పోలీసుల చర్యతో రికవరీ జగిత్యాల పట్టణానికి చెందిన జ్యోతి తన అత్తవారింటికి వెళ్లేందుకు స్థానిక బస్టాండ్‌కు వచ్చింది. ప్రయాణానికి ముందు తన మొబైల్ ఫోన్‌ను ఛార్జింగ్‌కు పెట్టి అక్కడే వేచి ఉండగా, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ను దొంగిలించారు.ఫోన్ కనిపించకపోవడంతో జ్యోతి తన అన్న సురేష్‌కు విషయం తెలియజేసింది. వెంటనే అతడు పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే స్పందిస్తూ, ఫోన్‌కి సంబంధించిన IMEI వివరాలను సేకరించి CEIR పోర్టల్ ద్వారా ట్రాకింగ్ ప్రారంభించారు.సాంకేతిక ఆధారాలతో ఫోన్‌ను ట్రేస్ చేసిన పోలీసులు దొంగిలించబడిన మొబైల్‌ను స్వాధీనం చేసుకుని బాధితురాలు జ్యోతి అన్న కి కి తిరిగి అందజేశారు. తన చెల్లి కి ఎంతో విలువైన ఫోన్‌ను తిరిగి అందించినందుకు లక్ష్మణ్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , CEIR టీం R కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు యాకూబ్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేసారు

**వాట్సాప్‌లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు**

ఎల్కతుర్తి, డిసెంబర్ 01 (జనసముద్రం)



స్థానిక సంస్థల ఎన్నికల వేళ సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేయాలనుకునేవారిపై ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. వాట్సాప్ గ్రూపుల్లో ఇతరులపై వ్యక్తిగత మండనలకు, రెచ్చగొట్టే విధమైన వ్యాఖ్యలకు, సామాజిక విభేదాలు రేకెత్తించే పోస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న తరుణంలో ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించే, ప్రత్యర్థులను కించపరిచే పోస్టులు పెట్టినా, షేర్ చేసినా లేదా అలాంటి పోస్టులను అనుమతించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి వెనుకంజ ఉండదన్నారు. “సోషల్ మీడియాలో పోస్ట్ చేసేముందు ఒక్కసారి ఆలోచించండి%ౌ% మీ ఒక్క సందేశం గ్రామంలో శాంతి భద్రతలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. దుష్ప్రచారం, వ్యక్తిత్వ హననం, సమాజంలో కలహాలు రేకెత్తించే పోస్టులు పెట్టడం నేరం,” అని ఎస్సై హెచ్చరించారు.ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లకు కఠిన హెచ్చరికజారీ చేసిన ఆయన, గ్రూప్‌లో పెట్టబడే పోస్టులపై అడ్మిన్లు కూడా సమాన బాధ్యత వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారు మాత్రమే కాకుండా గ్రూప్ అడ్మిన్లపైనా కేసులు నమోదు చేసే అవకాశముందని స్పష్టం చేశారు. “ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా వెంటనే డిలీట్ చేసి, సంబంధిత వ్యక్తిని గ్రూప్ నుండి తొలగించాలి. లేకపోతే అడ్మిన్‌పై కూడా చర్యలు తప్పవు” అని పేర్కొన్నారు.అదేవిధంగా మండలంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై కూడా ఎస్సై దృష్టి సారించారు. గ్రామాల్లో అనధికార మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారం వస్తే వెంటనే దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతలను కాపాడటం కోసం ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని చెప్పారు.ఎన్నికల సమయంలో చట్టం అందరికీ సమానమని, నియమాలను ఉల్లంఘించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్

**బంధం చెరువును మరో ట్యాంక్ బండ్ గా తయారు చేస్తా..**

**మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**


మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 1



మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 59 కోట్ల 62 లక్షలు మంజూరు చేసిందని, నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక కు వెళ్లే రోడ్డు వైడ్ ను సహకరించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ కోరారు. బంధం చెరువును మరో ట్యాంక్ బండుగా మారుస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లను తప్పిదం వల్ల నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రోడ్లు ఆగిపోయాయని, సోనియమ్మ రాజ్యంలో ప్రజల దగ్గరికి ప్రజా పాలన వచ్చిందని , సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిసిడబ్ల్యూఏజిఎం ఆధ్వర్యంలో పాస్టర్ అమ్మల సహవాస కూడిక

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి



బెరిత్ ఫ్యామిలీ వర్షిప్ సెంటర్, ఎన్ఎఫ్సి నగర్ లో పిసిడబ్ల్యూఏజీఎం పాస్టర్ అమ్మల సాహస ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు శాంతిమణి ప్రత్యేక అతిథిగా నక్షత్రమ్మ పిసిడబ్ల్యూఏజీఎం మెయిన్ కమిటీ సభ్యులు పాల్గొని క్రైస్తవ పాస్టర్ అమ్మలందరిని ప్రోత్సహిస్తూ క్రీస్తు బోధనల ప్రకారం సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే సందేశం అందించారు.పాస్టరమ్మల కమిటి మెంబర్స్ గౌరవ అధ్యక్షురాలు ఆర్ఇవి,రిబ్కాశాం నాతరి అధ్యక్షురాలు సునీత పాల్,ఉపాధ్యక్షులు సుక్క జ్యోతి,ప్రధాన కార్యదర్శి దార్ల ఎలిజబెత్,కోశాధికారి కర్లపూడి మేరీ బాబ్జి ఉప కార్యదర్శి డి.శైలజ రమేష్, ఉప కోశాధికారి సువర్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరీక్షణ ప్రేయర్ లీడర్ దొర్కా పాడి వర్షిప్ లీడర్ షీబా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులకు ఎదురు దెబ్బ

**●పోచారం మున్సిపల్ ఆటోని అడ్డుకున్న స్థానికులు**

**●పనులు చెల్లించాలి అంటూ చేసే ప్రకటనలు అడ్డుకున్న స్థానికులు**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01)



జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ శ్రీనిధి కళాశాల పన్ను ఎగవేతపై ఆగ్రహం చెందిన స్థానిక ప్రజలు.సోమవారం అన్నోజిగూడ సత్య సాయి హౌసింగ్ కాలనీ,అన్నోజిగూడ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారులు,పోచారం గ్రామస్తులు,పనులు చెల్లించాలని ప్రకటన చేస్తున్న మున్సిపాలిటీ ఆటోని అడ్డుకొని మైకులను బందు చేయించారు.మున్సిపల్ అధికారులు సామాన్యుల వద్ద,చిరు వ్యాపారుల వద్ద పనులు సమయానికి వసూలు చేస్తున్నారు.కానీ పేరు మోసిన శ్రీనిధి కళాశాల వంటి యజమాన్యాలు కోట్ల రూపాయల పనులు ఎగ్గొడుతున్న మున్సిపల్ అధికారులు,జిల్లా ఉన్నత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీనిధి,రాక్ వుడ్ ఇతర పేరుమోసిన బడా విద్యాసంస్థలు ప్రభుత్వానికి కట్టాల్సిన పనులను కట్టినప్పుడే తాము కూడా మున్సిపల్ కి టాక్స్ లు చెల్లిస్తామని స్థానిక ప్రజలు స్పష్టం చేశారు.తక్షణమే జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్ను ఎగ్గొడుతున్న పెరుమునిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్( డిసెంబర్ 1)



రేడ్డిమల్ల నర్సయ్య తో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు రొక్కం దేవ రెడ్డి ఆవిష్కరించారు

దేవ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర జాతీయ జిల్లా మండల నాయకులు తోడ్పడాలని యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జొన్నల రాజు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దుంపెట్ట నాగరాజ సలహాదారు మందాల సంజీవ్ సభ్యులు నరేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచికలపాడు గ్రామ సర్పంచిగా జనరల్ కోటలో మల్లికార్జున రెడ్డి నామినేషన్ దాఖలు....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి మండలంలోని మండలం పెంచికలపాడు గ్రామ సర్పంచ్ గా జనరల్ కోటలో పన్నాల మల్లికార్జున రెడ్డి నామినేషన్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గ్రామ పెద్దలు పాల్గొని నామినేషన్ సమర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ మల్లికార్జున్ రెడ్డి గారిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి సహకరించుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు హే రే కార్ శ్రీను సిల్వర్ నర్సింగ్ రావు అచ్చిరెడ్డి సిద్ధారెడ్డి నరసింహ భూములు బాల్ దే ఐలయ్య మహేష్ సుబ్బురు సిద్దులు రాజు పోశయ్య మహేష్ చిన్నం మహేష్ సిల్వర్ శ్రీను గోపే మైసయ్య క్రాంతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సునీత వైన్స్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి పట్టణం లోని స్థానిక రాయగిరి లో నూతనంగా ఏర్పాటు చేసిన సునీతా వైన్స్ దక్కించు కున్న కడారి నరేష్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ముఖ్య అతిగా పాల్గున్ని వైన్స్ ను ప్రారంభించరు ఈ సందర్భంగా నరేష్ ను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు గందమల్ల వెంకటేష్ దట్రాక్ వెంకట్ రమణ కడారి బాచి


జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,డిసెంబర్,02.2025

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు




**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్, డిసెంబర్ 1 :**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల సేవ లో నరవకాటిపల్లి లో సోమవారం టిడిపి నేతలుపెన్షన్ పంపిణి చేశారు.
ఈ కార్యక్రమంలో మండలటీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, టీడీపీ గ్రామ కమిటీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, గ్రామ కార్యదర్శి బి. గోంవిందు, ఎస్.సి. సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుండె విషయంలో జాగ్రత్త వహించాలి,:- డా. కొల్లూరు లక్ష్మణ్



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, డిసెంబర్ 01,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం వాసులకె కాకుండా మెట్ట ప్రాంత వాసులకు నిరంతరం ఎమర్జెన్సీ వైద్య సేవలను అందిస్తున్న ప్రముఖ ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్ మరియు ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరు.లక్ష్మణ్ ఆదివారం నాడు స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాజంలో చెడుని ఎత్తి చూపిస్తూ సమాజ సేవలో ఉన్నటువంటి విలేకరులకు వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని లక్ష్మణ్ అన్నారు అదేవిధంగా కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరవరపు నివాస్ మాట్లాడుతూ అనునిత్యం వార్తా సేకరణలో తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా విలేకరులు వివిధ ప్రదేశాలకు తిరుగుతూ సమయానికి తినకపోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలు రావడం జరుగుతుందని ఈ సందర్భంలో డాక్టర్ కొల్లూరు. లక్ష్మణ్ స్వచ్ఛందంగా విలేకరులకు ఉచితంగా గుండె పరీక్షలను నిర్వహించడం తమకు ఎంతోఆనందాన్ని కలుగ చేసిందని కావున వారికి కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కోయ్యలగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరవరపు నివాస్ గౌరవ సలహాదారు గేలం దుర్గాప్రసాద్ గౌరవ అధ్యక్షుడు చిటికెన రమేష్ ఉపాధ్యక్షుడు మన్నే దుర్గబాబు యాదవ్ అరుణ్ కుమార్ మన్నిటి సాయిబాబా సిరిబత్తుల సురేష్ సీతారామరాజు శ్రీహరి బొబ్బర కిషోర్ షేక్ అలీమ్ ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ పై వాహనాలు తొలగించండి పోలీసులకు యార్లగడ్డ ఆదేశం





**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**
విజయవాడ రామవరప్పాడు రింగ్ సమీపంలోని డివైడర్ పై ఉంచిన వాహనాలను తొలగించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పోలీసులను ఆదేశించారు. రామవరప్పాడు రింగ్ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ లు సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సీజ్ చేసిన వాహనాలను రామవరప్పాడు రింగ్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రహదారి డివైడర్ విశాలవంతంగా ఉండటంతో అక్కడే ఉంచుతున్నారు.
సీజ్ చేసిన వాహనాలను నెలల తరబడి అక్కడే వదలివేయటంతో అవి దుమ్ము కొట్టుకుపోయి, తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇదే దారిలో వెళుతున్న యార్లగడ్డ డివైడర్ పైన ఉన్న వాహనాలను గమనించి వాటిని అక్కడి నుంచి తొలగించాలని పడమట పోలీసులను ఫోన్లో
ఆదేశించారు. వివిఐపిలు, వీఐపీలు సంచరించే మార్గాన్ని అందంగా ఉంచేందుకు మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపడుతుండగా పోలీసులు ఈ విధంగా డివైడర్ పై వాహనాలు ఉంచి డంపింగ్ యార్డ్ లా మార్చడాన్ని ఆయన తప్పు పట్టారు. తక్షణమే ఈ వాహనాలు అన్నింటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఉన్నతాధికారులను కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి





**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, డిసెంబర్ 1:**
ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సోమవారం ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పండుగ వాతావరణం లో పంపిణీ చేశారు. మంటపంపల్లె గంగ పేరూరు పెన్న పేరూరు నర్సన్న గారి పల్లె గొల్లపల్లె చిన్న కొత్తపల్లి ఒంటిమిట్ట మండలంలో పలు గ్రామాల్లో తెలియజేసిన పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు టిడిపి నాయకుడు బొడ్డే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# కరాటే లో షాటోకాన్ అకాడమీ విద్యార్థుల ఘనత,




**ఛాంపియన్షిప్ అఫీషియల్ తో చీఫ్ కోచ్ బూర రాజేశ్వరరావు పథకాలు సాధించిన విద్యార్థులు**

**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,డిసెంబర్2**
రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం లో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్లో ఆరిలోవ షాటో ఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు పతాకాలు సాధించినట్లు చీఫ్ కోచ్ బూర రాజేశ్వరరావు తెలియచేశారు ఈ టోర్నమెంట్లో అండ్ 13 లో జె ప్రభువర్ధన్ కటా మరియు కుమిటే లో బ్రాంచ్ మెడల్స్ సాధించగా ఎం వికాస్ సిల్వర్ మెడల్ సాధించగా అండర్ 11 లో కటానందు సిల్వర్ మెడల్ ఎం నితేష్ సాధించినట్లు తెలియజేశారు కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులందరిని వి ఎస్ టి స్కూల్ ప్రిన్సిపాల్ జి ఎస్ నాయుడు అభినందించినట్లు అకాడమీ చీఫ్ కోచ్ బూర రాజేశ్వరరావు తెలియజేశారు.

# పోలవరం ఎమ్మెల్యేగారు మీ వైఖరేంటీ?:ఆదివాసీపార్టీ




**జనసముద్రం న్యూస్,డిసెంబర్, తేది 1**
అల్లూరి జిల్లా పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేనందున పోలవరం ఎమ్మెల్యేగారు మీ వైఖరేంటనీ భారత్ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని సూటిగా ప్రశ్నించారు.
పోలవరం నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలలో ఐదు మండలాలు షెడ్యూల్ ప్రాంతంలో రెండు మండలాలు మైదాన ప్రాంతంలో ఉన్నాయి. మైదానం ప్రాంత మండలాలైన కొయ్యలగూడెం,టీ.నర్సాపురం మండలాలలో కొన్ని ఆదివాసి గ్రామాలు ఉన్నాయి.
అవి ఒకప్పుడు పోలవరం తాలూకాలో ఉండేవి. మండలాల ఏర్పాటు సమయంలో పోలవరం తాలూకానుపోలవరం,జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాలుగా ఏర్పాటు చేస్తూ కొన్ని గ్రామాలను కొయ్యలగూడెం, టీ నర్సాపురం, గోపాలపురం మండలాల్లో కలపడం జరిగింది.
ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయబోయేపోలవరంజిల్లాలోకేవలంరంపచోడవరం, చింతూరు డివిజన్లను మాత్రమే నోటిఫై చేయడం జరిగింది.పోలవరంజిల్లాలోపోలవరంనియోజకవర్గం లో ఉన్న ముంపు మండలాలు పోలవరం ,
వేలేరుపాడు, కుకునూరు అలాగే పునరావాస మండలాలు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం లేకపోవడం శోచనీయం.బాధకరం.
ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంగా పోలవరంజిల్లా ఏర్పాటు చేయడానికి నోటిఫై చేసారు. దాన్లో పోలవరం మరియు రంపచోడవరం నియోజకవర్గంలలో షెడ్యూల్ ప్రాంతాన్ని మరియు పోలవరంనియోజకవర్గం,గోపాలపురంనియోజకవర్గంలో ఉన్న మైదాన ప్రాంత మండలాలలో ఉన్న ఆదివాసి గ్రామాలు అవి బుట్టాయిగూడెం
జీలుగుమిల్లిమండలాలకు ఆనుకొని ఉన్నాయి, కాబట్టి వాటిని కూడా కొత్త జిల్లాలో చేర్చాలనేది పోలవరంనియోజకవర్గంప్రజలుడిమాండ్చేస్తుండగా, పోలవరం నియోజకవర్గంఎమ్మెల్యేగా, ప్రజలెన్నుప్రజాప్రతినిధిగా,కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా మీరు మాట్లాడకపోవడం ఏమిటని పోలవరం నియోజకవర్గాన్ని కొత్త జిల్లాలో కలపాల, వద్దా చెప్పాలని ,మీరు మాట్లాడకపోతే చరిత్ర మిమ్మల్ని క్షమించదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డా.పి.రామక్రిష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోడే ముక్కయ్య,రాష్ట్ర కార్యదర్శి కన్నప్పరాజు,ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు మంజూరు : యార్లగడ్డ







**గన్నవరం :జనసముద్రం ప్రతినిధి సురేష్**
రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం పింఛన్లు ఇస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందచేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా డిసెంబర్ నెల కు 40, 871 మందికి సామాజిక పింఛన్ల రూపంలో రూ.17.53 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా 50 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా ఒకటో తేదీ సాయంత్రానికి దాదాపు లబ్ధిదారులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఒకటో తేదీ సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విచారణ అనంతరం అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు.
అనంతరం నున్న గ్రామంలో డాక్టర్ పోలారెడ్డి దినేష్ రెడ్డి కొత్తగా ఏర్పాటుచేసిన ఐడల్ హార్ట్ కేర్ సెంటర్ ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు.
ఈ సందర్భంగా సొంత గ్రామంలో గుండె వ్యాధుల వైద్యశాలఏర్పాటుచేసినదినేష్రెడ్డిని అభినందించారు. వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యశాలలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు అధునాతన వైద్యం అందించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.
అనంతరం రామవరప్పాడు గ్రామంలో ఆర్కే హెూటల్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు.
ఈ కార్యక్రమాల్లో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, కొల్లా ఆనందకుమార్, బొప్పన హరికృష్ణ, స్వర్ణాల బాలాజీ, పాతపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు కొండేటి వెంకటరత్నం, కలతోటి శ్రీనివాసరెడ్డి, బెజవాడ నాగేశ్వరరావు, కొండేటి శ్రీనివాసరావు, కోనేరు నాగేంద్ర కుమార్, గండికోట సీతయ్య, మేడేపల్లి రమ, నెక్కంటి శ్రీదేవి, గంపా శ్రీనివాస్, పట్టపు చంటి, షేక్ నబి, మాదు శివరాంప్రసాద్, కొరికానీ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# అండ్లూరి నాగమణి రెడ్డికి ఘన స్వాగతం పలికి న యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు... లక్కిరెడ్డిపల్లి మండలం పరిశీలకులుగా విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమణి రెడ్డి ని దుశ్శాలువతో సత్కరించి స్వాగతం పలికిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ లక్కిరెడ్డిపల్లె కి
పరిశీలకులుగా విచ్చేసినటువంటి అండ్లూరి నాగమణి రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో 16, 18, 27, 28, 32 బూతులను సందర్శించి, దిన్నే పాడు మద్దిరేవుల చౌటపల్లి, లక్కిరెడ్డిపల్లి బూత్ కన్వీనర్లను, కో కన్వీనర్ లను వివరణ కోరగా వారు రాతపూర్వకంగా అందజేశారు
ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం,మార్కెట్యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్ , మండ్ల రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, ఐ టీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, ఆదిమూలం పూజ, ఓబుల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సిద్ధక వెంకటరామిరెడ్డి, బాబు, లక్కిరెడ్డిపల్లి ఓబులేష్, దిన్నెపాడు ఓబులేసు, యనమల విశ్వనాథ్, చింతకుంటపల్లి బాబు, రమణ గురుస్వామి, సతీష్, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు,లక్కిరెడ్డిపల్లి మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డి పల్లెలో పండగల ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1**
రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళ పల్లెలో డిసెంబర్ ఒకటవ తేదీన ఉదయం ఆరు గంటల నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో ఒక పండగలా సాగింది మదన్ మాట్లాడుతూ
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు... మంత్రివర్యులు “మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి” మరియు డాక్టర్స్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు. ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నాడు కూటమి ప్రభుత్వం ఎంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నాడుప్రతిష్టాత్మకంగా చేపట్టిన”ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ” క ఉదయం స్థానిక సచివాలయ సిబ్బంది తో కలిసి వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు,మన కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ.. ఈ కార్యక్రమం సాగింది
ఈ కార్యక్రమం సాగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం , యాగంటి పాపయ్య ,మూగి వెంకటరమణ, కాజా వలి అమానుల్లా, తమ్మిశెట్టి వెంకటరమణ,.సుబ్బారెడ్డి, రమణ రెడ్డి, జయచంద్ర,బుద్దావెంకటరమణ,డీలర్ రామానుజుల రెడ్డి, శ్రీను, ఆనంద్, మండ్ల రామాంజనేయులు, సిద్ధక వెంకటరామిరెడ్డి, కావలి ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, యోగాంజనేయులు, ఐ టి డి పి అధ్యక్షుడు రైతు శివశంకర్, టీచర్ రామచంద్ర,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, మల్లీ, చింతకుంటపల్లిబాబు,మండలమహిళా అధ్యక్షురాలు ఆదిమూలం పూజ, చౌటపల్లి గ్రామ అధ్యక్షుడు మంద సహదేవా,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1.**

లక్కిరెడ్డి పల్లె నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కంఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిని కార్యక్రమం మంత్రి రాంప్రసాద్ రెడ్డి , ఆయన సోదరులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో కలసి పింఛన్ పంచుతున్న అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ యస్ ఎం డి షఫీ నాయక్,మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ్ భాస్కర్,షరీఫ్ ,పటాన్ సాదుల్లా ,ముక్తార్ అహ్మద్,jk టైలర్, చిర్ల సుధాకర్ యాదవ్, నసరుద్దీన్ ,దండే శ్రీనివాసులు, శ్రీను, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, అశోక్,బడుగువాసు,గురుమూర్తి,మాజీడీలర్లు రామయ్య, వెంకటేష్,గంగాధర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# అన్ని ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం : శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 1**

అన్ని ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో దశాబ్దాల కాలంలో మరుగున పడిన ఎస్ పేట రోడ్డుకు మోక్షం కల్పిస్తూ రూ 70 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు రూ. 56.79 నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి.., దశాబ్దాలుగా నోచుకోని పలు అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తీసుకొచ్చేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చనని ఇదే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పావని చంద్రిక నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12, 13, 22, 23 వార్డుల్లో జరిగిన "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, డిసెంబర్ 1:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని వెంకటేశ్వర మహల్ సెంటర్లో ఒడ్డే ఓబన్న విగ్రహానికి నివాళి అర్పించి, అనంతరం మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు 12, 13, 22, 23 వార్డు లలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, నరసరావుపేట జిల్లా నాయకులు తిరుమలకొండ నరసింహారావు, మాచర్ల పట్టణ బీజేపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, మంజుల వెంకటేశ్వర్లు,కొమెర అనంతరాములు,కొమెర శివ, మంజుల అంజి, దేరంగులచెన్నకేశవులు, రాజారత్నం, జనసేన నాయకులు బాబూరావు లు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారంపూడి ముదిరాజ్(బీసీ) కాలనీ లో నూతన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 1:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ముదిరాజ్ కాలనీ లో 30లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి 1.12.2025 అనగా సోమవారం ప్రారంభించారు.


ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇస్తూ, పూలు చల్లుతూ ఎమ్మెల్యే కి అపూర్వ స్వాగతం పలికారు.

గ్రామాల అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని కూటమి నాయకులు పేర్కొన్నారు.

రోడ్డునిర్మాణానికి సహకరించిన మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొమ్మినేని శేషగిరి, పంగులూరు అంజయ్య, కటికల బ్రదర్స్ మరియు పలువురు కూటమి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మా కాలనీ కి సరైన రోడ్డు లేక నానా ఇబ్బందులు పడ్డామని, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ కృషి తో, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారం తో నేటికీ మా బాధలు తొలగిపోయాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీమద్రామానుజాచార్యులు వారి దేవాలయం కొరకు అందరూ సహకరించాలి : ఎస్విలక్ష్మయ్య అయ్య



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, డిసెంబర్ 1:**

సమతా మూర్తి శ్రీమత్ భగవద్రామానుజ చార్యులు వారి దేవాలయం మాచర్ల నియోజకవర్గం స్థాయిలో నిర్మాణం కొరకు వెల్దుర్తి చాత్తాద శ్రీవాష్ణవ అయ్యగారు లక్ష్మయ్య తిరుణామదారులు (రామానుజ మతస్థులు )మరియు నియోజకవర్గం ప్రజలు అందరికి పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని సమతా మూర్తి, మన గురువుగారైన శ్రీమద్రామానుజాచార్యులు వారి దేవాలయం నిర్మాణానికి అందరు సహకరించాలి, అలాగే మన నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి వివరించి మనకి దేవాలయం నిర్మాణానికి, వేద పాఠశాలకి, స్వామివారి భారీ విగ్రహానికి, రంగన్నాధస్వామి దేవాలయం మరియు ఉప దేవాలయాలు, దేవాలయం ప్రాంగణంలో పార్కింగ్ స్థలం సేకరణకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరడానికి అందరు సిద్ధం కావాలని కోరుతున్నట్లు తెలియజేశారు.

# ఆరోగ్యాంధ్రనే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం..!

## రూ.36 లక్షల నిధులతో పీహెచ్సీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 1 :**

ఏపీ లో ఆరోగ్యాంధ్రనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని పెద్దకొదమగండ్ల గ్రామంలో రూ 36 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపేట వేస్తూ అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేసి చోద్యం చూశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి సిపిఐ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1**

లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, సోమవారం లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ

మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మండల పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ భూములు (పోరంబోకు, చెరువు కట్టలు, శివారు భూములు, రహదారి పక్క భూములు కొన్ని అక్రమంగా కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని . ప్రభుత్వ




ఆస్తులను కాపాడి ప్రజా ప్రయోజనాలను రక్షించడం అత్యవసర అవసరం అని అక్రమ నిర్మాణాలు, సాగు ప్రయత్నాలు లేదా కబ్జా చర్యలు నివారించేందుకు సంబంధిత ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలకు,ఆక్రమణలకుపాల్పడినవారిపైచట్టపరమైన చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రజల్లో అవగాహన పెరిగి, భవిష్యత్తులో అక్రమాలు నివారించవచ్చు.

కావున మండల పరిధిలోని ముఖ్యమైన ప్రభుత్వ భూములన్నింటిపై తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవసరమైతే సంబంధిత రికార్డుల పునర్మూల్యాంకనం చేసి, భూమి సరిహద్దులు కూడా స్పష్టంగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే







**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01.**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**

స్థానిక ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ బాషా అధ్యక్షత వహించారు.

ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, కమిషనర్ కాలేజీయెట్ ఎడ్యుకేషన్ ఆదేశాల అనుగుణంగా గత నాలుగు రోజులు నుండి కళాశాలలో అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అందులోభాగంగావ్యాసరచన,వ్యక్తిత్వం,పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, రెడ్ రిబ్బన్ ఆకారాన్ని విద్యార్థుల చేత ప్రదర్శించటం, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం, మానవహారం పి పి టి ప్రజెంటేషన్, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్మెడికల్ఆఫీసర్డాక్టర్మహేష్పాల్గొన్నారు . డాక్టర్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన చర్యలు గురించి తెలిపారు. నేటికీ ఈ వ్యాధికి మందులు లేవు కాబట్టి నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. అందుకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ముఖ్యంగా యువత ఈ వ్యాధి భారిన పడకుండా ఉండేందుకు అనేక స్వచ్ఛందసంస్థల, ద్వారా ,మీడియా ద్వారా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందినవిద్యార్థులకుబహుమతులుఅందజేశారు.

ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ వెంకటరామిరెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రత్న శేఖర్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ బాషా తెలిపారు.

# సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**జనసముద్రంన్యూస్, , డిసెంబర్2,జ్ఞానపురం, విశాఖపట్నం**

,ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి సోకిన మరియు ఎయిడ్స్ తో బాధపడుతున్న వ్యక్తులను ఉద్దేసిస్థూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నెహ్రూ యువ కేంద్రంతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్ వై కె డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. మహేశ్వరరావు హెచ్ఐవి / ఎయిడ్స్ గురించి సమాజాలలో అవగాహన కల్పించడంలో యువత చురుకైనపాత్రపైవిద్యార్థులనుఉద్దేశించిప్రసంగించారు . భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా నా భారత్ పోర్టల్ ద్వారా తమను తాము వ్యక్తీకరించుకోవడానికి మరియు ప్రజల ముఖ్యమైన సమస్యలపై స్వరం వినిపించడానికి చాలా అవకాశాలను కల్పిస్తోందని ఆయన అన్నారు. హెచ్ఐవి సంక్రమణకు కారణాలు మరియు నివారణ గురించి జంతుశాస్త్ర విభాగ అధిపతిడాక్టర్ఈ. హరిణి విద్యార్థులకు వివరించారు. ఎయిడ్స్ వంటి లైంగికంగా సంక్రమించే వ్యాధుల ఇబ్బందుల్లో పడే అవకాశం ఉన్న ఏ విధమైన మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు తెలియని వ్యక్తులతో అసురక్షిత లైంగిక సంబంధంలో పాల్గొనవద్దని యువ నాయకుడు శ్రీ లీలా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. బదులుగా, అతను వారిని







వారి చదువులు మరియు కెరీర్‌లపై దృష్టి పెట్టమని కోరాడు. 2025 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ "అంతరాయాన్ని అధిగమించడం, ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం" అనే థీమ్‌తో పాటిస్తుందని నిర్వాహకురాలు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మాట్లాడుతూ, 2030 నాటికి ఎయిడ్స్ ను అంతం చేయడానికి స్థిరమైన రాజకీయ నాయకత్వం, అంతర్జాతీయ సహకారం మరియు మానవ హక్కుల-కేంద్రీకృతవిధానాలకుపిలుపునిచ్చింది. ఐక్యరాజ్యసమితిగణాంకాల ప్రకారం, 2024లో, ప్రపంచవ్యాప్తంగా 40.8 మిలియన్ల మంది హెచ్ఐవితో జీవిస్తున్నారని ఆమె నొక్కి చెప్పారు. 2024లో సుమారు 630,000 మంది హెచ్ఐవి సంబంధిత కారణాల వల్ల మరణించారు మరియు 2024లో 1.3 మిలియన్ల మంది హెచ్ఐవిని పొందారని అంచనా. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు ఎదుర్కొనే సామాజిక అపహాస్యం, మానసిక వేదన, వివక్షపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వారిపట్ల సహానుభూతి చూపాలని కోరారు. దశాబ్దాల పురోగతి తర్వాత, హెచ్ఐవి ప్రతిస్పందన ఒక అడ్డదారిలో ఉంది. అనేక సమస్యలు, అంతరాయాలు ఎదురైనా, ఈ సవాళ్ల మధ్య, హెచ్ఐవి / ఎయిడ్స్ ను అంతం చేయడానికి కృషి చేసే సంఘాల సంకల్పం మరియు ఆవిష్కరణలలో ఆశ కొనసాగుతుందని ఆమె చెప్పారు. తరువాత, విద్యార్థులు హెచ్ఐవి / ఎయిడ్స్ అవగాహన సందేశాలతో కూడిన ప్లకార్డులను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు మరియు హెచ్ఐవి / ఎయిడ్స్ నివారణకు నినాదాలు చేశారు. ఈ సామాజిక కార్యక్రమానికి మద్దతుగా చురుగ్గా పాల్గొన్నందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీనియర్ షైజీ అభినందించారు.

# సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గీతాజయంతి

**గోకవరం: జనసముద్రం న్యూస్ డిసెంబర్.01**

గీతా జయంతి సందర్భంగా స్థానిక గీతామందిరం వద్ద సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ తోట సాయిబాబు. ఆధ్వర్యంలో గీతా జ్ఞాన యజ్ఞాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గీతా సత్సంగ మహిళా భక్తులు శ్రీకృష్ణునకు పాలాభిషేకము ప్రత్యేక పూజలతో పాటుగా భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణ చేశారు.

ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ మత విద్వేషాలతో,ఆధిపత్య పోరులతో,అణు యుద్ధాలతో అట్టుడుకుతున్న అశాంతిమయ మానవ ప్రపంచం పునః శాంతిని పొందాలంటే అది కేవలం భగవద్గీత ద్వారా మాత్రమే సాధ్యమని, భగవద్గీత లోకానికి శాంతిని చేకూర్చే దివ్య ఔషధమని కావున ప్రతివారు నిష్పక్షపాతంగా భగవద్గీతను అధ్యయనం చేసి అనుష్టించి లోక శాంతికి తోడ్పడాలన్నారు.

ఈ కార్యక్రమంలో గంటా రఘుపతి,గండి వాణి,తటవర్తి సత్యవతి,చవ్వాకుల గౌరీ, గొల్లపల్లి పోషిరత్నం,గండివేనమ్మ,తోట పోసికుమారి,తోట చక్ర దేవి,గోకరకొండ సుభద్ర,కొప్పిశెట్టి సుజాత,గెడ్డం వేనమ్మ,పదిలం నాగు,వానపల్లి సూర్యావతి,కోమటి ప్రభ,చింతల సూర్యావతి,సిద్ధ రాణి,సప్పా జ్యోతి



తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నులకు బాసటగా నిలుస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 1:**

ఆపన్నులకు బాసట ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ బీసీ కాలనీలో సామాజిక పింఛన్లు అందజేసి, ఆయన మాట్లాడారు. నవమోసాల జగన్ రెడ్డి అన్ని వర్గాల వారిని నిలువునా మోసం చేశారని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి 3వేలు ఉన్న సామాజిక పింఛన్లను ఏకంగా వెయ్యి రూపాయలకు పెంచి రూ.4 వేలు అందించడంతో పాటు దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి పింఛన్లను మూడు రెట్లు అధికం చేసి అందిస్తూ వారిని కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, బూసా రామాంజనేయులు (జనసేన), చప్పిడి రాము పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండాది గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 1**

నవ్యాంధ్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుఆదేశాలమేరకుమరియు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు 01-12-2025 అనగా సోమవారం నాడు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో సచివాలయ సిబ్బందితో పాటు మండాది తెలుగుదేశం పార్టీ నాయకులు గుజ్జల పాపిరెడ్డి,తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షురాలు చిన్నపురెడ్డి శివకుమారి, గ్రామ తెలుగుదేశం పార్టీ అభిమానులు,కార్యకర్తలుఈపెన్షన్పంపిణీకార్యక్రమంలో పాల్గొన్నారు.



## మాచర్ల లోని10వ వార్డు నందు జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 1**

మాచర్ల అభివృద్ధి ప్రదాత, పల్నాటి పులి, మాచర్ల నియోజకవర్గశాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 10వ వార్డు నందు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జంధ్యాల సత్యనారాయణ, బూత్ కో కన్వీనర్ కనపర్తి బ్రహ్మచారి, 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష, మహిళా నాయకురాలు చల్లా నాగమణి, యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, వార్డు వైస్ ప్రెసిడెంట్ బత్తుల భవాని శంకర్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.

## హోమ్ అండ్ ఎబిలిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 01**



హెూమ్ అండ్ ఎబిలిటీ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలునిర్వహించడంజరుగుతుందనిజరుగుతుందని హెూప్ అండ్ ఎబిలిటీ ట్రస్ట్ అధ్యక్షురాలు గంధం ఝాన్సీ అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ మెట్టగూడెం గ్రామంలో దివ్యాంగులకు నిత్యవసర సరుకులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూప్ అండ్ ఎబిలిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు అనేక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిలిటీ ట్రస్ట్ కార్యదర్శి ఖమ్మం పార్టీ మేరీ, కోశాధికారి శ్రీకాకొల్లు రమేష్, సభ్యులు తమ్ముంద్రు సురేష్ బర్రె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా అవ్వ తాతలకు తెల్లవారుజామునే పింఛన్లను పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే

### ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 01**

చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో ' ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను పంపిణీ చేశారు.

చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం,సొసైటీ మాజీ అధ్యక్షులు నలమాటి రామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతినెల జీతం ఇచ్చి వాలంటీర్ల ద్వారా పించను అందించడం జరిగేదని, కానీ వాలంటీర్ల వ్యవస్థ ప్రస్తుతం లేనప్పటికీ, మా అధినేత నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపు మేరకు సామాజిక బాధ్యతగా రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులందరూ సచివాలయ సిబ్బందితో ఉదయం 6 గంటలకే పించను దారుల గుమ్మంలోకి వెళ్లి పింఛన్లను అందజేస్తున్నామని అన్నారు.

## 10వ వార్డు 95వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 1**

నియోజకవర్గ శాసనసభ్యులు డైనమిక్ లీడర్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని పదో వార్డు 95వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో 95వ బూత్ ఇన్చార్జ్ ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, 95వ బూత్ కో ఇన్చార్జ్ పీట్ల రామాంజి, 10వ వార్డు ప్రధాన కార్యదర్శి పత్తిపాటి నాగేంద్ర, పదో వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ,తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్ల లో ఆత్మీయ పర్యటన

**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 01.**

ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్లకు విచ్చేసి, వడ్డెర సామాజిక వర్గాన్ని ఉద్దేశించి ఆత్మీయ పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన వడ్డెర సామాజిక వర్గ ప్రజల సమస్యలు,అవసరాలు తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలువారికిఎలాచేరువవుతున్నాయో పర్యవేక్షించారు.

పెన్షన్ కార్యక్రమం ఆత్మీయ పర్యటన అనంతరం, చైర్మన్ఈశ్వరరావునిర్వహించినపెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన



పలువురులబ్ధిదారులకువృద్ధాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు.ఆలయ దర్శనం పెన్షన్ కార్యక్రమం పూర్తయ్యాక, చైర్మన్ వడ్డెర కాలనీకి చేరుకున్నారు. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈపర్యటనలో చైర్మన్ తో పాటు స్థానిక నాయకులు, కార్పొరేషన్ సభ్యులు మరియు వడ్డెర సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెరా దుర్గారావు, జనసేన పట్టణ నాయకులు ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు ,బిజెపి ఓర్చు కాంతి కుమార్, టిడిపి నాయకులు మంజుల వెంకటేశ్వర్లు , దేరంగుల దాసరయ్య ,బండారు శీను, కొమెరా శివ ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సురేంద్రబాబు.



**కుందుర్పి డిసెంబర్,01 జనసముద్రంన్యూస్:**

ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి గన్నే పురుషోత్తం ఈ ఏడాది జనవరి 19న మృతి చెందటంతో భార్య పుష్పలత, వారి ఇద్దరి పిల్లల భవిష్యత్తే పెద్ద ప్రశ్నగా నిలిచింది. తండ్రి కోల్పోయిన ఆ పిల్లల కళ్లలో చదువు కొనసాగుతుందా అనే భయం స్పష్టంగా కనిపించింది.

ఈ పరిస్థితిని గుర్తించిన స్థానికులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు అవినాష్‌కి పురుషోత్తం కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించారు.

ఇదే విషయాన్ని అవినాష్ తన మామ ఎమ్మెల్యే సురేంద్రబాబు గారికి చేరవేశారు.

స్థానిక జర్నలిస్టులు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

రాజకీయభేదాభేదాలుపట్టించుకోకుండాముందుకొచ్చి మీ పిల్లవాడి చదువును నేను చూస్తాను కాలేజ్ ఫీజులన్నీ నేను భరిస్తాను అని హామీ ఇవ్వడం ఆ కుటుంబానికి కొత్త నమ్మకంగా మారింది. బెంగళూరు లో చదువుతున్న నిఖిల్ బిటెక్ చదువుకు తక్షణ సాయంగా రూ.250000 అందించారు.

ఈ ఆపద్బాంధవ సహాయానికి గుర్తుగా పురుషోత్తం భార్య పుష్పలత, సోదరి గంగరత్న,అల్లుడు, కుమార్తె ఎమ్మెల్యే సురేంద్రబాబు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.

ఆ సందర్భంలో అమ్మాయి చదువుకు కూడా కావాల్సిన బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసా ఇవ్వడం ఆ కుటుంబాన్ని మరింత భావోద్వేగానికి గురిచేసింది.

## జిల్లాస్థాయి రగ్బీ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక నాలుగు రజత పతకాలు ఇద్దరు జాతీయస్థాయికి ప్రవేశం

**జనసముద్రం డిసెంబర్ 1**
**అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు**

నెల్లూరు జిల్లాలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28-11-2025 నుండి నిర్వహించిన అండర్-17 బాలురు రగ్బీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ప్రకాశం జిల్లా తరపున అర్ధవీడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పోటీలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంతో పాఠశాల పేరు ప్రతిష్టలు మరింత ఎత్తుకు చేరాయి. ఈ సందర్భంగా వచ్చే నెల ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు జే. ఇస్రాయిల్, ఎం రామ్ చరణ్ ఎంపిక కావడం పాఠశాల అధ్యాపక వర్గానికి, మండల ప్రజలకు గర్వకారణం.

ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో ఆటగాళ్లను ఘనంగా సత్కరించారు.

రాష్ట్రస్థాయి పతక విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి ప్రతిభను పదునుపెట్టిన కోచ్‌లు కే. వెంకటేశ్వర్లు, ఆర్. రమణయ్యలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.



రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు- జై ఇస్రాయిల్,సిహెచ్. జాన్,బి జ్యోతి బాబు,ఎం రామ్ చరణ్ జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులుజే. ఇస్రాయిల్,ఎం. రామ్ చరణ్ అర్ధవీడు గురుకుల పాఠశాలతరఫునఈఘనవిజయానికిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## "రాష్ట్ర స్థాయి రగ్బీ విజేతలు కర్నూల్ బాలురు, బాలికల జట్లు"



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గత రెండు రోజులు గా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల, బాలికల రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలలో కర్నూల్ బాల,బాలికల జట్లు విజేత గా నిలిచాయి. అలాగేబాలుర విభాగం లో ద్వితీయ స్థానం లో కృష్ణా, తృతీయ స్థానం కడప, జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో విశాఖజట్టు



ద్వితీయ స్థానం,గుంటూరు జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి., ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు గన్నవరం మండల మండల పరిషత్ ఉప అధ్యక్షులు కొమ్మరాజు సుధీర్, గన్నవరం సర్పంచ్ పాలడుగు వెంకట రామ వరప్రసాద్ (నాని), గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ. సునీల, విద్యా కమిటీ చైర్ పర్సన్ సి హెచ్. ఎస్తేరు సుచరిత,పెద్ద ఆవుటపల్లి సాయి శ్రీనివాస పాఠశాల ప్రిన్సిపాల్ సాయి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే. వి.ఆర్ కిషోర్, విశ్వభారతి కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎస్.డి లాల్, గొల్లనపల్లి ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే. జగదీశ్వరరావు,కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు, యం. అరుణ, జి. రాంబాబు, రిటైర్డ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యస్. సుబ్బారావు,తదితరులు హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జట్లు సత్తా చూపి జాతీయ స్థాయి పోటీలలో పతకాలను కైవసం చేసువాలని వారు కోరారు.

మధ్యాహ్నం జరిగిన క్రీడాకారుల పరిచయానికి విచ్చేసిన గుడివాడ డివిజన్ ఉప విద్యా శాఖధికారి కొండా రవి కుమార్, గన్నవరం మండల విద్యా శాఖాధికారిణిఆర్.కమలలుశుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకే బాలోత్సవం


**గన్నవరం - జనసముద్రం ప్రతినిధి సురేష్**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతోగన్నవరంలోబాలోత్సవం నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో సోమవారం నాలుగవ బాలోత్సవం (పిల్లల పండుగ) పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మూఢ విశ్వాసాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా ఈ బాలోత్సవం ఉద్దేశం అని అన్నారు. విద్యార్థులలోదాగిఉన్ననైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పండుగ తోడ్పడుతుందన్నారు. "విద్యార్థులంతా ఒక్కటే,అందరం భారతీయులం" అనే భావజాలంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు మని అన్నారు.

బాలోత్సవ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నె వెంకట్రావు మాట్లాడుతూ

ఈ ఉత్సవాన్ని గత మూడేళ్లు గా విజయవంతంగా నిర్వహిస్తున్నామని.గన్నవరంతో పాటు ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుండి వందలాది మంది



విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు అని.ఈనెల 12వ తేదీన ఈ ఉత్సవం జరగనుందని, ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థుల పేర్లను డిసెంబరు 8వ తేదీ నాటికి నిర్వాహకులకు సమర్పించాలని కోరారు.

ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ జూనియర్స్, సీనియర్స్ మరియు సబ్-జూనియర్స్ అనే విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని. ఈ పోటీలలోచిత్రలేఖనం,స్పాట్ డ్రాయింగ్, వ్యాసరచన, స్పెల్ బీ మ్యాప్, మెమరీ టెస్ట్, వక్తృత్వం, పద్యం-భావం, తెలుగులో మాట్లాడటం, కథ చెప్పడం, క్విజ్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని సబ్-జూనియర్స్ విభాగంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీకి పాఠశాలనుండిఒకప్రతినిధి మాత్రమే పాల్గొనవచ్చని అన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (ఇన్చార్జి) బి. శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలపాల్గొన్నారు.

# గోకవరం మండలంలో పలువురిని పరామర్శించిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్







**గోకవరం. జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01**

గోకవరంమండలంతంటికొండ, రంప ఎర్రంపాలెం, వెదురుపాక గ్రామాలలో పలు కుటుంబాలను పరామర్శించిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్. రంప ఎర్రం పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు తండ్రి శ్రీరామ్మూర్తి ఇటీవల కాలంలో మరణించినారు. అదే గ్రామానికి చెందిన కసిరెడ్డి రవి తల్లి ఇటీవల కాలంలో మరణించినారు. గ్రామంలో వారిని పరామర్శించి నవీన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తంటికొండ గ్రామంలో పెద్ద చెరువు చైర్మన్ బదిరెడ్డి రవి సోదరుడు రాంబాబు ఇటీవల కాలంలో కాలం చేసి ఉన్నారు.బద్దిరెడ్డి రాంబాబు సీనియర్ గుమస్తాగా పంచాయతీ ద్వారా ప్రజలకు అనేక సేవలందించడం జరిగింది.అదే గ్రామానికి చెందిన తంటికొండ దేవస్థానం డైరెక్టర్ చింతల నాగు తండ్రి సూర్యారావు మరణించియున్నారు.

దళిత నాయకులు పల్ల నరేష్ పెద నాన్న అయినటువంటి పల్ల బాబ్జి ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు.

తంటికొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గెడ్డంబాబుబావయేట వెంకటేశ్వర్లు మరణించినారు. అదే గ్రామానికి చెందిన పూడి రాజు ఇటీవల కాలంలో బైకు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది . వెదురుపాక గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బత్తుల శ్రీనివాస సారంగదరుడు (ఎస్ బాబు) వారి తండ్రి నరసింహారావు ఇటీవల కాలంలో మరణించియున్నారు.శనివారం నాడు ఈ కుటుంబాల సభ్యులను నవీన్ పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్ , సూరంపాలెం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉంగరాల రాము,మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రాము,నారా ప్రసాద్,మలిరెడ్డి సిరి, పోసిన ప్రసాద్, కోట సత్యవతి, గెడ్డం బాబు, పప్పుల రాఘవులు నరాల మురళి, జాజుల అవతారం ,కోలా ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నివాళులు

**గన్నవరం - జనసముద్రం ప్రతినిధి సురేష్**

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా గన్నవరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి, 1890 నవంబర్ 28న మరణించారు. ఈ 135వ వర్ధంతి కార్యక్రమం గన్నవరం వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ:

నవ భారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక విప్లవ పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.

అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు.

భారతదేశంలో కుల నిర్మూలన, కుల వివక్షతపై రాజీలేని పోరాటం చేసిన సామాజిక విప్లవ పోరాట యోధుడు.

19వ శతాబ్దంలో భారతదేశంలో ఉన్న సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప పోరాట వీరుడు.

అక్షరానికి అట్టడుగు వర్గాలను దూరం చేసిన కుల మతోన్మాదులపై తిరుగుబాటు చేసి, వారికి అక్షరాలు నేర్పించాడు.

తన భార్య సావిత్రి భాయ్ పూలేకు మొదట చదువు నేర్పి, ఆ తర్వాత ఆమెను టీచర్‌గా తయారు చేసి మహిళకు చదువు నేర్పించాడు. ఆ సందర్భంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు అని చెప్పారు.

జనం చేత ఆనాడే ‘మహాత్మ’ అని బిరుదు పొంది నిజమైన మహాత్ముడయ్యాడు.ఆయన సిద్ధాంతాలు నేటి సమాజానికి చాలా అవసరం. ఆయన జీవితం నేటి సమాజానికి ఆదర్శం.నేటి సమాజం మహాత్మ జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉంది.

ప్రస్తుత సమాజానికి మహాత్ములను ఏ కులానికో, ఏ



మతానికో, ఏ వర్గానికో పరిమితం చేయకూడదని కోరుకుంటూ ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వమే విస్తృతంగా జరపాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఈదా పద్మ, కునపరెడ్డి రజినీ, మెరిమ్మా,బుజ్జి, నాగమణి, బాబు, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# పావు కాసు కారు కూతలు ఆపు..!

- మాచర్ల పిన్నెల్లి హత్యాకాండ గురించి నీకేం తెలుసు?
- విగ్రహాల దొంగకు మరో దోపిడి దొంగ తోడు అన్నట్లు ఉంది కాసు స్క్రిప్ట్..!
- కాసు మహేష్ రెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి ధ్వజం

**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా, నరసరావుపేట, డిసెంబర్ 1 :**

అర్థంపర్థం లేని అసత్య ఆరోపణలు చేస్తూ కారు కూతలు కూస్తే నాలుక కోస్తామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పై మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు.

సోమవారం(నర్సరావుపేట)జిల్లాపార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాగించిన హత్యాకాండ నీకేం తెలుసునని కాసును ఉద్దేశించి ప్రశ్నించారు. అన్ని వర్గాల పైన పిన్నెల్లి సోదర్లు సాగించిన దమనకాండకు అన్ని రుజువులు ఉన్నాయని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటేనీసన్నాయినొక్కులు ఏంటి అని నిలదీశారు. పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు పెట్టి ఇరికిస్తున్నారనినువ్వుమాట్లాడటంహాస్యాస్పదమన్నారు. ఉన్నవ నరేంద్ర కేసులో యరపతినేని శ్రీనివాసరావుని ఎలా ఇరికించారని సూటిగా ప్రశ్నించారు. కాసు కన్వెన్షన్, మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నువ్వు చేస్తున్న సామాజిక దోపిడి, గోల్మాల్, అవినీతిపైసిబిఐ, ఈడి ఎంక్వయిరీ కోరుతామన్నారు. పిన్నెల్లి ఒక విగ్రహాల దొంగ అని ఈ దొంగకు సామాజికదోపిడీదారుడైన కాసుల రెడ్డి తోడయ్యారని ఎద్దేవా చేశారు. మాచర్లలో జరుగుతున్న అభివృద్ధిపై కాసు, పిన్నెల్లి సిద్ధమా అని సవాల్ విసిరారు. దోపిడి దొంగకు వైసీపీలో జిల్లా అధ్యక్షుడు ఇవ్వటం శోచనీయం విమర్శించారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని, ఎవరో ఇచ్చిన స్క్రిప్టు చదవకుండా సత్యం గ్రహిస్తే మంచిదని హితవు పలికారు.

ఈ సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, పంగులూరు పుల్లయ్య మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**జనసముద్రం న్యూస్ , డిసెంబర్ 1,**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమల సతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలుర కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, (రెవెన్యూ) మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని స్పష్టంగా ఉద్దేశించుకుని పట్టుదలతో సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ అభ్యాస కాలం చాలా విలువైనదని, ఈ కాలంలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తులో మన జీవితాలను నిర్దేశిస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాన్ని సాధించాలని తెలిపారు.





ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, కె. ధర్మానంద్ గౌడ్, సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (ట్రైనీ) ప్రశాంత్,వసతిగృహసంక్షేమఅధికారికుమారస్వామి,, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ నగర్ కాలనీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 1**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ ఐదో వార్డులో సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలేటి వాసు, సచివాలయం సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.



# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 1:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో సోమవారం డిసెంబర్ నెల కి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ సచివాలయం సిబ్బంది తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు దిగ్భ్రాంతి

## కాలవ రమణ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటన

**కుందుర్పి డిసెంబర్ 01,జనసముద్రం:**

అనంతపురం సీనియర్ జర్నలిస్ట్ కాలవ వెంకటరమణ సోమవారం అకాల మృతిపై కళ్యాణదుర్గం శాసనసభ్యుడు ఆమిలినేని సురేంద్ర బాబు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా సమస్యలపై స్పందిస్తూ సమాజ సేవకు ఎంతో కృషిచేసి అనారోగ్యంతో చనిపోవడం బాధాకరమని, తమ వంతు సాయంగా కాలవ వెంకటరమణ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రకటించారు. కాలువ వెంకటరమణ గతంలో వార్త, సూర్య తదితర పత్రికల్లో పని చేశాడని, నాకు కూడా మంచి మిత్రుడని ఆయన వెల్లడించారు.. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కాలువ వెంకటరమణ మృతిపై సంతాపం ప్రకటిస్తూ కాలువ కుటుంబ సభ్యులకు సానుభూతిని ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారు ప్రకటించారు . ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.. ఇదే సమయంలో కాలువ వెంకటరమణ కుటుంబ సభ్యుల గురించి ఎమ్మెల్యే సురేంద్ర బాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# చెరువు ఆయకట్ట వ్యవసాయ పంట కాలువ పనులు చేపట్టండి

## చెరువు కాలువ లేక నీటిని కోల్పోతున్న పొలాల బలహీన వర్గాల రైతులు



**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 02**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ రాళ్లచెరువు పల్లి చెరువు ఆయకట్ట సాగునీటి వ్యవసాయ కాలువ పనులు చేపట్టండి దళితుల భూములకు మా భూములకు సాగునీటి ఆటంకాలు తొలగించండి

చెరువు కాలవ సాగునీటి సంబంధించిన భూములు ఉన్నను మా భూములకు రావలసిన నీరు రాకపోవడం బోరు వేసుకోలేని దళితులు ఎంతోమంది వర్షాధారపు సాగునీటి కాలవ ద్వారా పంటలు పండించుకొనుటకు అవకాశం కల్పించు అవకాశం ప్రభుత్వం చూపించాలని వెంటనే చెరువు ఆయకట్ట సాగునీటి వ్యవసాయ కాలవ పనులు చేపట్టండి నీటి సంఘం అధ్యక్షులు సాగునీటి కాలువ పనులు చేపించండి దళితుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించండి వర్షాలకు కాలవ ద్వారా నీరు వచ్చే మార్గాన్ని ఏర్పాటు చేయండి చెరువు ఆయకట్ట కాలవ సాగు భూముల హక్కు కలిగిన పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి మండల అభివృద్ధి అధికారి వారికి జిల్లా కలెక్టర్ వారికి ప్రత్యేక కలెక్టర్ వారికి ప్రత్యేక వినతి పత్రాలను పంపిస్తూ ప్రత్యేకంగా పత్రికారంగానికి తెలిపారు

# గోపాలపురం నియోజకవర్గం సేల్ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఇమ్మడి రత్నాజీ.

**జనసముద్రం న్యూస్,డిసెంబర్ 1 ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వాణిజ్య సేల్ విభాగం అధ్యక్షుడిగా ద్వారకాతిరుమల కి చెందిన ఇమ్మడి రత్నాజీని నియమించారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటున్న ఆయనను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు అధ్యక్షుడిగా నియమించారు.

ఈ సందర్భంగా పలువురు రత్నాజీని శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్న ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారన్నారు. పసుపు జండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్ వస్తుందని ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లి మరింత బలోపేతం చేస్తామన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు ,కార్యకర్తలు, కిరాణా వర్తక సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు రత్నాజీని సత్కరించారు.



# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎమ్మెల్యే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 1 ద్వారకాతిరుమల .**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పేదలకు అండగా నిలుస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సోమవారం ద్వారకా తిరుమల మండలం మారంపల్లి గ్రామ పంచాయతీలో అర్హులైనటువంటి లబ్ధిదారులకు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు.

ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులు, వితంతువులు, వృద్ధుల జీవనానికి భరోసా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పాతూరి రాధా లక్ష్మి, పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు, నాదెండ్ల సురేంద్రనాథ్ చౌదరి, నాదెళ్ల వేణు, సాయిల రమేష్, నాదెళ్ల వెంకటేశ్వరరావు, పాతూరి గాంధీ, పోలిన దిలీప్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## 69వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్,మాచర్ల, డిసెంబర్ 1**

నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 69వ బూత్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు 69వ బూత్ ఇంచార్జ్ డేగల కమలాకర్ రావు తో పాటు టిడిపి నాయకులు డేగల యాకోబు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01 :**

రాజానగరం మండలం శ్రీచక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం అందజేశారు. ఇటీవలే శ్రీచక్రద్వార బంధం గ్రామంలో చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు అలయం వద్ద తాగు నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహాయం చేయాలనీ కంబాల శ్రీనివాసరావును కోరారు. తక్షణమే స్పందించిన ఆయన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళాన్ని అక్కడే ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం లక్ష రూపాయలు విరాళం చెక్ ను రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు సమక్షంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేసారు

## భగవద్గీత మతం కాదు..జీవన విధానం.



**పుల్లల చెరువు,డిసెంబర్ 2 జనసముద్రం న్యూస్ .**

మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు గీతా జయంతిని ఆచరిస్తారని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.వి.గురునాధం అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని బ్రహ్మం గారి దేవాలయంలో సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురునాధం మాట్లాడుగు,శ్రీ కృష్ణ భగవానుడు అర్జునునికి గీతోపాదేశం చేసింది ఈ ఏకాదశి రోజునే అని,గీత జయంతి నాడు భగవద్గీతను పూజించి పారాయణం చేయడం వలన మంచి ఫలితాలను పొందవచ్చున్నారు.కాగా గీతా జయంతిని కార్తీక బహుళ అమావాస్య రోజున జరపాలని పాఠఅంతరం కూడా ఉందన్నారు. భగవద్గీత మత గ్రంధం కాదని,ఇది మనిషికి స్వరూప జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.భగవంతుని స్వరూపాన్ని విశ్లేషించి చెబుతోందని,వివిధ స్థాయిలో ఉన్న వ్యక్తులకు వివిధారీతిలో సాధనల్ని చెబుతోందని ఆయన తెలిపారు.అనేకమైన ఆధునిక విమర్శలకు కూడా సమాధానాలు గీత లోనే లభిస్తాయన్నారు.

భగవద్గీత రచించబడి సుమారు 6 వేల సంవత్సరాలు పూర్తయిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వడ్లమాని సుబ్రహ్మణ్యా చారి.,గోపవరపు చెన్నకేశవులు, గోపవరపు.అనిల్, వి.అనిల్,జి.శ్రీనివాసా చారి, కనకా చారి, సిహెచ్.ఏడుకొండలు, వేముల. ఆంజనేయులు పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(డిసెంబర్.01) జనసముద్రం న్యూస్**

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో మూటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.అనంతరం ముటకొండూరు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య,మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి,మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ బొట్ల నరసింహ,కో ఆప్షన్ ఎండి బురాన్,సీనియర్ నాయకులు సిరబోయిన నర్సింగ్ యాదవ్,బొలగని లక్ష్మీనారాయణ గౌడ్,బొట్ల శీను యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్,నల్ల జాంగిర్,బోట్ల కృష్ణ,వంగపల్లి నరేష్,కొల్లూరు నరేష్,కొల్లూరు రాజు,వంగపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలలో యువతి,యువకులకే అవకాశాలు కల్పించాలి

## సర్దార్ సర్వాయి పాపన్న సంక్షేమ సంఘంజైపూర్ మండల అధ్యక్షుడు నేరెళ్ల నరేష్ గౌడ్,



**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 1**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**


స్థానిక పంచాయతీ ఎన్నికలలో యువతి, యువకులకు అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ యువత తో పాటు సర్దార్ సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం జైపూర్ మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్ కోరుతున్నారు.చదివిన చదువులకు ఉద్యోగ అవకాశాలు లేక గ్రామాలలో ఉంటూ ఏదో ఒక పని కొనసాగిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువతి, యువకులకు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించడం వల్ల గ్రామ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. అలాగే చదువుతోపాటు గ్రామ సమస్యల లో పట్టున్న యువకులను గెలిపించడం వల్ల ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దానికి వీలు కలుగుతుందని తెలిపారు.

**ఎలాంటి విద్య అర్హతలు లేనివారిని ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామ సమస్యలు శూన్యం**

ఎలాంటి విద్య అర్హతలు లేని వారిని గ్రామ ప్రజలు జరగబోయే ఎన్నికల్లో గెలిపించడం వలన గ్రామ సమస్యలు కుంటున్న పడతాయి అన్నారు.

గ్రామపంచాయతీ నిధులు వారి ఇష్టానుసారంగా కొల్లగొట్టుకుంటూ ప్రజలకు త్రీవ నష్టం కలిగిస్తారని తెలిపారు.అందుచేత ప్రతి గ్రామాలలో ప్రజలు చైతన్యం చెంది చదువుకున్న వారికి గ్రామ సమస్యలపై పట్టు విడుపు ఉన్న యువతని ఎన్నికల్లో ఎన్నుకొని గెలిపించుకోవలసిన బాధ్యత మీపై ఉందని ఈ సందర్భంగా యువకులను,ప్రజలను ఉద్దేశించి కోరుతున్నారు.

## ఒక్క క్లిక్ తో శ్రీవారి ఆలయ సేవలు



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రాష్ట్రంలోని పలు ప్రముఖ దేవస్థానములో సేవలు దర్శనం బుకింగ్ ఆన్లైన్ వ్యవస్థనుద్వారా అందుబాటులోనికి తీసుకువచ్చింది. అందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం సులభతర దర్శనం కల్పించుటకు గాను ఆన్లైన్ అనగా వెబ్సైట్ లేదా వాట్సప్ ద్వారా సేవలు, దర్శనములు వసతి డొనేషన్లు కేశఖండన మరియు ప్రసాదములు బుకింగ్ చేసుకొనుటకు భక్తులు గాను https://www.aptemples.org ను సందర్శించి వెబ్సైట్ ద్వారా మరియు మన మిత్ర వాట్సాప్ నెంబర్919552300009 ద్వారా టికెట్టు బుకింగ్ చేసుకొనుటకు భక్తులకు సౌకర్యం కల్పించడమైనది. సదరు టికెట్ ఆన్లైన్ నందు నమోదు చేసుకున్న భక్తుల యెక్క ఆధార్ కార్డ్ ఇతర వివరములు కౌంటర్ నందు పరిశీలించిన వెంటనే భక్తులను అనుమతించబడును.

ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది.

కావున భక్తులందరూ ఈ ఆన్లైన్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి ఈ సౌకర్యాన్నిఉపయోగించుకునిసులభమైనవేగవంతమైన పరిపూర్ణ సేవలను పొందగలరు .మీ సమయం విలువైనదిఆన్లైన్లోఆలయ సేవలను బుక్ చేసుకోండి. శ్రీ స్వామివారి దర్శనం, సేవలు, ప్రసాదములు, వసతి మరియు కేశఖండన కొరకు ఆన్లైన్ సేవలు వినియోగించగలరని . శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవలో ఎన్ వి సత్యనారాయణ మూర్తి జాయింట్ కమిషనర్కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి.




# చిన్నారిని అత్యాచారం చేసి చంపేశారు :-మంచిర్యాల డీసీపీ భాస్కర్



**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట, డిసెంబర్ 01 :** దండేపల్లిలో బాలిక మిస్సింగ్ కేసును పోలీసులు చేధించారు. డీసీపీ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం శనిగారపు బాపు(52), ఉపారపు సతీష్ (40)ను అరెస్ట్ చేశారు. ఈ నెల 24న ఓ 7ఏళ్ల బాలికను ఎత్తుకెళ్లి పలుమార్లు అత్యాచారం చేశారు. అనంతరం హత్య చేసి గ్రామంలోని బావిలో పడేశారు. ఈ కేసు దర్యాప్తుకై మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్, జన్నారం ఎస్సై అనూష లు టీమ్ లుగా విడిపోయి దర్యాప్తు ను శరవేగం చేశారు. నవంబర్ 27 వ తేదీన ఉదయం బాధితురాలి శవం కొక్కెర మల్లయ్య బావిలో తేలిందని తెలియగా నిందితులు శనిగారపు బాపు, ఉపారపు సతీష్ ఫోన్ మాట్లాడుకొని మూడు రోజులు దొరకకుండా తలదాచుకున్నారు. కానీ పోలీసులకు దొరికే అవకాశం ఉందని గ్రహించిన నిందితులు కలిసి దూరంగా ఎక్కడికైనా పారిపోదామని సోమవారం ద్వారకా గ్రామ శివారులో కలుసుకొని వారి యొక్క మోటార్ సైకిళ్ళ పై మాదాపూర్ నుండి మ్యాదరిపేట వైపు వెళ్తుండగా దర్యాప్తులో భాగంగా పక్కా ప్లాన్ తో మాదాపూర్ లోని శ్రీ సిద్ది వినాయక హనుమాన్ టెంపుల్ మాదాపూర్ రోడ్డు వద్ద పోలీస్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద బాధితురాలి 2 గాజులు, పట్టగొలుసు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. చిన్నారి అత్యాచారం కేసు ను తక్కువ సమయంలో చేధించిన లక్షెట్టిపేట సీఐ బృందాన్ని డీసీపీ భాస్కర్ అభినందించారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## - పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 1**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా పంచాయతీకార్యాలయంలోనిర్వహించినపంచాయతీ ఎన్నికలపోలింగ్కేంద్రాల ర్యాండమైజెషన్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బంది కేటాయింపునిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ టి-యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి ప్రోక్యూర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందేలా చూడాలని అన్నారు.

మండల కేంద్రాలకు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులుత్వరితగతినపంపాలనికలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు ఎన్నికల కోడ్ వర్తించదా - ?

**-ఎలక్షన్ కమిషన్ స్పందించి సీఎం పర్యటనను నిలిపివెయ్యాలి**
**-మాజీ జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు**



**రాయికల్ ,జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01**

రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్రంలోని మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావలి వర్తించద అని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో వసంత మాట్లాడుతూ నవంబర్ 26 సాయంత్రం కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగ, రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతొ జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీకోడ్ ఉల్లాంఘనా కిందకే వస్తుందన్నారు రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ సంస్థలపై కనీసం విశ్వాసం గౌరవం లేకపోవడం, వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు.

ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి, ప్రభుత్వంతరుపునఎన్నికల ప్రచారంనిర్వహించాలనేప్లాన్‌వేశారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పనితీరును అపహాస్యం చేసేలా, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనేభావనతో కార్యక్రమంరూపొందించుకోవడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే పర్యటన నిలిపి వేసేలా కమిషన్ ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో, జగిత్యాల బీఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లాంఘించడం విచారకరం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ స్ నాయకులు శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పి.బి. సిద్ధార్థలో 5 నుంచి వేదాంత, సైన్స్ చర్చాసదస్సు.



**విజయవాడ, డిసెంబర్ 1 జనసముద్రం న్యూస్ .**

విజయవాడ పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, శ్రీ చైతన్య సరస్వత్ ఇన్‌స్టిట్యూట్,(పశ్చిమబెంగాల్)సంయుక ఆధ్వర్యంలో పి.బి. సిద్ధార్థ ఆడిటోరియంలో వేదాంత-సైన్స్ రెండో అంతర్జాతీయ సమ్మేళనం డిశంబర్ 5-6 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించినగోడప్రతిని సోమవారం పీబీ సిద్ధార్థ కళాశాల సెమినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య సరస్వత్ ఇనిస్టిట్యూట్ (నృసింగపల్లి, నవద్వీప్ ధామ్, పశ్చిమ బెంగాల్) అధ్యక్షులు డాక్టర్ శ్రీల భక్తివిజ్ఞానముని మహారాజ్, శాస్త్రవేత్త, శ్రీ చైతన్య సరస్వత్ మఠ్ అధ్యక్షులు డాక్టర్ శాంత మహారాజ్, సభ్యులు కృష్ణప్రసాద్ దాస్, ప్రిన్సిపాల్ డా. మేకా రమేష్,డైరెక్టర్ వేమూరి బాబూరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డా. శ్రీల భక్తివిజ్ఞానముని మహారాజ్, డా.శాంతమహారాజ్ మాట్లాడుతూ వేదాంతం, శాస్త్రవిజ్ఞానంపై చర్చ పేరుతో జరిగే ఈ సదస్సులో వివిధ రంగాల ప్రముఖులు ముఖ్యంగా శాస్త్రవేత్తలు పాల్గొంటారని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖశాస్త్ర,వైద్య,తత్వశాస్త్ర,విద్యాసంస్థలనిపుణులు , బ్రిటన్ తదితర దేశాల శాస్త్రవేత్తలు పాల్గొంటారని చెప్పారు.

ఈ సదస్సు చైతన్యం, జీవం, మేధస్సు వంటి అంశాలపై ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన కోణాన్ని, వేదాంతం దృక్పథాలను ఆవిష్కరిస్తుందని చెప్పారు. జీవశాస్త్రం, కృత్రిమ మేధస్సు, తత్వశాస్త్రం వంటి రంగాల్లో సవాళ్ల నేపథ్యంలో వేదాంతంలోని చైతన్యం, జ్ఞాన నమూనాలను ఈ సమ్మేళనం చర్చిస్తుందన్నారు. మానవ పురోగతికి దోహదపడే జ్ఞాన ప్రాతిపదికలను, భౌతిక,తాత్విక, ఆధ్యాత్మిక దృక్పథాలను సమన్వయం చేసే దిశగా ఈ సదస్సు ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వృక్ష, జంతు, జీవ సాంకేతిక శాస్త్రాల విభాగాల అధ్యాపకులు డా. పువ్వాడ శ్రీనివాసరావు, డా.ఎ. సాంబానాయక్, పి.లలితప్రియాంక, చెరుకూరి శిరీష, దాసరి శ్రావణి పాల్గొన్నారు.

# కొండగట్టు వద్ద జరిగిన అగ్ని ప్రమాద గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి "వినతిపత్రం" అందాజేత

## -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతిపత్రం సమర్పణ



**రాయికల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో మొన్న రాత్రి జరిగిన 31దుకాణలు అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ప్రమాద వివరాలు వారికి తెలిపి వినతి పత్రాన్ని అందజేసిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు అన్ని వివరాలు వివరించారు

# రాయికల్ ఇందూరి రాజు ఫంక్షన్ హాల్లో సుధావేణి మురళి అయ్యప్ప స్వామి మహా పడిపూజ





**రాయికల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఇందూరి రాజు ఫంక్షన్ హాల్ లో బ్రహ్మ శ్రీ శ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ మరియు సాయి సుధీర్ శర్మ గురుస్వాముల యొక్క కరకమలములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు తల్లిదండ్రులు కీర్తిశేషులు సుధ వేణి రాజ నరసయ్య - గంగు గార్ల దివ్య ఆశీస్సులతో సుధా వేణి మురళి18వ సారి నారికేల గురుస్వామి మరియు బ్రదర్స్ గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ అయ్యప్ప స్వామికి అభిషేకం పడిపూజ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ గురు స్వాములు చెంగలి గంగాధర్ శ్రీరాముల సత్యనారాయణ, సింగని రమేష్ స్వామి, బుక్య రాకేశ్ స్వామి, మహిపాల్ స్వామి, పారిపెల్లి శ్రవణ్ స్వామి, మచ్చ శ్రీధర్ స్వామి, గుగ్రాల సాయి స్వామి, మచ్చ సందీప్, మచ్చ సుదర్శన్, కైరం సత్యం స్వామి, శ్రీనివాస్ స్వామి, సాంబారు శ్రీనివాస్ స్వామి, కటికే సతీష్ స్వామి, సునీల్ స్వామి, రాచకొండ వెంకటేష్ స్వామి, మరియు కన్నె స్వాములు,మరియు 150మందిస్వాములుమరియుగ్రామప్రజలు పాల్గొన్నారు

# డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి చేతుల మీదుగా జాతీయ పురస్కార అవార్డును అందుకున్న మంచా సాయి



**జనసముద్రం న్యూస్, డిసెంబర్ 1**

చిన్న స్థాయి నుండి ఒక్కొక మెట్టు ఎదుగుతు సమాజ సేవా చేస్తూ న్యూ హెూప్ ఫౌండేషన్ డైరెక్టర్ గా వుంటూ తన జాతి మీద ప్రేమతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలని ముందుకు తీసుకుపోతు మాలమహానాడు నియోజకవర్గం అధ్యక్షులుగా ఉండి అనేక కార్యక్రమలు నిర్వహిస్తూ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ఎదిగి కొనసాగుతు ఆ దేవుని ఆశీస్సులుతో సిద్ధం సేవా అను దినపత్రికకు ఎం.డి గా తన సొంత పేపర్ పెట్టటం జరిగింది. ఈ దిన పత్రికను అందరు ఆశీర్వదించి, ఆదరించాలని అలాగే న్యూ హెూమ్ ఫౌండేషన్ తరపున 10 వ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ పురస్కార అవార్డు విశాఖపట్నం సెంట్రల్ లైబ్రరీలో మంచా సాయి కి అవార్డు ఇవ్వటం జరిగింది. కేకే రాజు న్యూ హెూప్ ఫౌండర్ డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి చేతుల మీదుగా అందుకోవటం జరిగింది. రాబోవు రోజులలో మరిన్ని ఉన్నత పదవులు పొందు కోవాలని శుభాకాంక్షలతో సంతోషం వ్యక్తపరిచారు.

# కాంగ్రెస్ ద్వంద నీతిని ప్రదర్శించడం అన్యాయం

## - సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్




**లక్షెట్టిపేట,జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1:**

కాంగ్రెస్ ద్వంద నీతిని ప్రదర్శించడం అన్యాయమని,ఎన్నికల పొత్తును విస్మరించి నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ సీపీఐ స్థానాల్లో పోటీ చేయడం న్యాయం కాదని, కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ మద్ధతు ఇచ్చిందన్నారు. కానీ నేటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కి సహకరించి పొత్తు ధర్మాన్ని పాటిస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ నేడు అభ్యర్థులను పోటీలో నిలిపి ద్వంద నీతిని ప్రదర్శించడం అన్యాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా పోరాటాల ద్వారా పలు రకాల సమస్యలకు పరిష్కారం చూపుతున్న సీపీఐ పొత్తును కాంగ్రెస్ నాయకులు విస్మరించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని 118 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు సీపీఐ మద్ధతు ఇచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. అంతేకాకుండా ప్రజలు జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారని తెలిపారు. అంతకుముందు దౌడపల్లి సర్పంచ్ అభ్యర్థి మేదరి దేవవరం మాట్లాడుతూ తాను సర్పంచ్ పోటీలో లేనంటూ అసత్య ప్రచారం చేస్తూ సీపీఐ ని దెబ్బ కొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తన నిస్వార్థ సేవలను, ప్రజలకు అందుబాటులో ఉంటే విధానాన్ని బట్టి న్యాయంగా ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు.ప్రజా క్షేత్రం లో తనకు ఆదరణ ఉందని, ఇండిపెండెంట్ వార్డ్ అభ్యర్థులు కూడా తనకు మద్ధతుగా ఉన్నారని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, ఏఐటీయూసీ నాయకులు రమణ రెడ్డి,నాయకులు దేవయ్య, మధుకర్, దేవేందర్, సత్తన్న, శాంతయ్య, శ్రీదేవి, విజయలక్ష్మి,శంకరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram